


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 155 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం గురువారం 16 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 155 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM THU 16 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


# మత్స్యకారులకు సీఎం చంద్రబాబు ద్రోహం

- కళ్లు మూసి తెరిచేలోగా మళ్లీ మన ప్రభుత్వమన్న జగన్
- కూటమి పాలనలో మత్స్యకారుల పొట్ట కొడుతున్నారని విమర్శ
- జువ్వలదిన్నె నుంచి మత్స్యకారులను తరిమేసే కుట్ర జరుగుతోందని ఆరోపణ
- తమ హయాంలో రూ.26 వేల కోట్లతో పోర్టులు, హార్బర్లు నిర్మించామని వెల్లడి
- అధికారంలోకి రాగానే మత్స్యకారుల హక్కులు కాపాడతామని హామీ



పెన్ పవర్ డెస్క్:మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ఏపీలోని కూటమి ప్రభుత్వంపై, సీఎం చంద్రబాబుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రస్తుతం పాలన అన్యాయంగా సాగుతోందని, దేవుడు అన్నీ చూస్తున్నాడని వ్యాఖ్యానించారు. కళ్లు మూసుకుని తెరిచేలోపు మళ్లీ మన ప్రభుత్వం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా పర్యటనలో భాగం గా ఆయన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను పరిశీలిం చారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేశామని జగన్ గుర్తుచేశారు. రాష్ట్రంలో రూ. 26 వేల కోట్లతో నాలుగు కొత్త పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మచిలీపట్నం, మూలపేట పోర్టుల పనులు 35 శాతం పూర్తి చేశామని, రామాయపట్నం పోర్టు పనులు దాదాపు పూర్తయ్యాయని వివరించారు. 2024 మార్చి 12న తాము జువ్వలదిన్నె హార్బర్‌ను వర్చువల్‌గా ప్రారంభించామని, కానీ నేటికీ దానిని మత్స్యకారులకు ఎందుకు అప్పగించలేదని కూటమి ప్రభుత్వాన్ని జగన్

మిగతా 2లో



## ఇరాన్‌కు ఇక ఆయుధాలు పంపబోమని చైనా చెప్పింది

- తమ మాట విని చైనా వెనక్కి తగ్గిందన్న ట్రంప్
- హర్మూజ్ ను ఇక మూసి ఉంచడం జరగదని ఉద్ఘాటన
- హర్మూజ్ ను తెరిచే ప్రయత్నాలపై చైనా సంతోషంగా ఉందని వెల్లడి
- చర్చలు యుద్ధం కన్నా మంచివని వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:ఇకపై ఇరాన్‌కు ఎలాంటి ఆయుధాలు పంపబో మని చైనా అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం కీలక ప్రకటన

మిగతా 2లో



## క్రీడా దిగ్గజాలతో నారా లోకేశ్ ముఖాముఖి...

### సూచనలు, సలహాలు స్వీకరణ

- ఏపీలో క్రీడాభివృద్ధికి పలు సూచనలు, సలహాలు
- పాఠశాల స్థాయి నుంచే శిక్షణ ఇవ్వాలన్న పీవీ సింధు
- వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహించాలని మిథాలీ రాజ్ సూచన
- క్రీడాకారులకు ప్రత్యేక కరిక్యులమ్ పరిశీలించాలన్న మల్లేశ్వరిం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో క్రీడారంగానికి పూర్వవైభవం తీసుకొచ్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తిరుపతిలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై వారి నుంచి విలువైన సూచనలు, సలహాలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తోందని, మంత్రి లోకేష్ అండగా నిలుస్తున్నారని క్రీడాకారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రముఖ

మిగతా 2లో



## ఈ 9 పనులు చేస్తామని మాటివ్వండి

పెన్ పవర్ డెస్క్:ప్రధాని నరేంద్ర మోదీ కర్ణాటకలోని ఆదిచుం చనగిరి మఠాన్ని సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 9 పనుల గురించి మోదీ హామీ తీసుకున్నారు. "మీ నుంచి నాకు తొమ్మిది హామీలు కావాలి. వికసిత్ కర్ణాటక కో సం మీరంతా నాకు వాటిపై ప్రమాణం చేయండి.

మిగతా 2లో

## డీలిమిటేషన్ ఏపీ ప్రయోజనాలను దెబ్బతీస్తుంది

### చంద్రబాబుకు షర్మిల బహిరంగ లేఖ

- ఏపీ తన రాజకీయ ప్రభావాన్ని కోల్పోతుందన్న షర్మిల
- డీలిమిటేషన్ ను చంద్రబాబు వ్యతిరేకించాలని విన్నపం
- దీనిపై చర్చించేందుకు ఒకరోజు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పలుడు చేయాలని సూచన

మిగతా 2లో



## పల్లె ప్రజల కోసం 62 అన్న క్యాంటీన్లు ప్రారంభం...


### పేదల కడుపు నిండినప్పుడే నిజమైన అభివృద్ధి అన్న చంద్రబాబు

- పల్నాడు జిల్లా ధరణికోటలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 62 గ్రామీణ ప్రాంతాల్లో క్యాంటీన్ల ఏర్పాటు
- పేదల ఆకలి తీరినప్పుడే అది నిజమైన అభివృద్ధి అని వ్యాఖ్య
- గత ప్రభుత్వం అన్నదానాన్ని అడ్డుకుందని తీవ్ర విమర్శలు
- రాష్ట్రంలో 269కి చేరిన అన్న క్యాంటీన్ల మొత్తం సంఖ్య



పెన్ పవర్ డెస్క్:పేదల కడుపు నిండినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, ఎంత అభివృద్ధి సాధించినా పేదలకు పట్టెడన్నం లేకపోతే అది వృధా అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అన్నార్తుల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని ధరణికోటలో

మిగతా 2లో



## రామాలయ నిర్మాణానికి కోటి రూపాయల విరాళాలు

### ఆకివీడు ఆలయంపై రఘురామకృష్ణరాజు వ్యాఖ్యలు

- అన్ని రకాల అనుమతులతో ఆకివీడు రామాలయాన్ని వైభవంగా నిర్మిస్తామన్న రఘురామ
- ఇక్కడ పురాతన రామాలయం ఉందనే విషయం తనకు సాక్షి ద్వారానే తెలిసిందని వెల్లడి
- కల్వరి టెంపుల్ వంటి వారు ప్రార్థనా మందిరాలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నారని ఆరోపణ

మిగతా 2లో

## సత్యసాయి జిల్లాలో భారీ పేలుడు.. ఐదుగురి మృతి...

### 12 మంది పరిస్థితి విషమం

- సత్యసాయి జిల్లా కదిరిలో భారీ పేలుడు
- డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఘటన
- ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి
- 20 మందికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి సత్యకుమార్ ఆదేశం



పెన్ పవర్ డెస్క్:శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. కదిరి మండలంలో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఐదుగురు

మిగతా 2లో

## దొంగల్లా ఎత్తుకెళ్లడం దేనికి?

### పూడి శ్రీహరి అరెస్టుపై పేర్ని నాని నిప్పులు

- పోలీసు వ్యవస్థ దిగజారడం శోచనీయమన్న పేర్ని నాని
- జగన్ చుట్టూ ఉన్నవారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని మండిపాటు
- పర్యవసనాలను చంద్రబాబు అనుభవించక తప్పదని హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరి అరెస్టుపై మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీ నేతల కళ్లలో ఆనందం కోసం పోలీసు వ్యవస్థను ఇంతలా దిగజార్చడం శోచనీ యమని మండిపడ్డారు. పూడి శ్రీహరి ఏమైనా నేరాలు చేశారా? అని ప్రశ్నించిన నాని, చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలనుకుంటే బహిరంగంగా అరెస్ట్ చేయాలి కానీ, దొంగతనంగా ఎత్తుకెళ్లడం ఏంటని నిలదీశారు. విలేకరి స్థాయి నుంచి

మిగతా 2లో

## మళ్లీ తోక జాడిస్తున్న పాక్...

### భారత్‌లో చొరబడేందుకు 800 మంది టెర్రరిస్టులు సిద్ధం!

- భారత్‌లోకి 800 మంది ఉగ్రవాదులను పంపేందుకు పాక్ భారీ కుట్ర
- సరిహద్దుల్లో 70 ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ల పునరుద్ధరణ
- భారత్‌లో ఎన్నికలు, మధ్యప్రాచ్య సంక్షోభమే పాక్‌కు అదును
- కొత్త వ్యూహంతో ఒకేసారి పలుచోట్ల నుంచి చొరబాట్లకు ప్లాన్

పెన్ పవర్ డెస్క్:జమ్మూ కశ్మీర్‌లో మరోసారి అలజడి సృష్టిం చేందుకు పాకిస్థాన్ భారీ కుట్రకు తెరలేపిం ది. సుమారు 800 మంది ఉగ్రవాదులను భారత్‌లోకి పంపేందుకు పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, ఆ దేశ సైన్యం ప్రణాళికలు రచి స్తున్నట్లు భారత నిఘా వర్గాలు బుధవారం హెచ్చరించాయి. దీని కోసం నియంత్రణ రేఖ (ఎల్ఓసీ), అంతర్జాతీ య సరిహద్దు వెంబడి సుమారు 70 ఉగ్రవాద లాంచ్‌ప్యా డ్‌లను

మిగతా 2లో



# ఎడిటర్ వ్యూ

## మహిళా రిజర్వేషన్లు..

## రాజకీయ లబ్ధి కోసం బిజెపి ఎత్తుగడ

మహిళలకు చట్టసభలలో మూడో వంతు స్థానాలను రిజ్వర్వు చేయటం కోసం ఆమోదించిన చట్టం తక్షణ అమలుకు అవసరమైన సవరణల కోసం ప్రధాని నరేంద్ర మోడీ హడావిడి చేస్తున్నారు. ఈ నెల 16-18 తేదీలలో పార్లమెంటు సమావేశాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ చట్ట సవరణలను ఆమోదించటానికి సహకరించాలని ఆయన అన్ని రాజకీయ పార్టీలకు లేఖలు రాశారు. దేశంలోని ముఖ్యమైన ఐదు రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరుగుతున్న వేళ, మహిళలను ప్రలోభ పెట్టి, రాజకీయ ప్రయోజనం పొందటం లక్ష్యంగా మోడీ ఈ చర్చను ముందుకు తీసుకొచ్చారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు పార్లమెంటు సమావేశాలను వాయిదా వేయాలని, ఆ తర్వాత మొదట అఖిలపక్ష సమావేశం జరిపి అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకొని ముందుకు సాగాలని వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న విజ్ఞప్తులు ప్రభుత్వ చెవికెక్కటం లేదు. చట్టసభలలో మూడో వంతు స్థానాలను మహిళలకు రిజర్వేషన్ చేయాలన్న బిల్లును 2023 సెప్టెంబరులో పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది. నారీ శక్తి విధాన్ అధినియం బిల్లుకు పార్లమెటులో 454 మంది సభ్యులు అనుకూలంగా ఓటు వేయగా ఇద్దరు మాత్రమే వ్యతిరేకించారు. రాజ్యసభ ఏకగ్రీవంగా ఈ బిల్లును ఆమోదించటంతో చట్టంగా మారింది. ఈ చట్టం ప్రకారం లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలు, ఢిల్లీ శాసనసభలో 33 శాతం స్థానాలు మహిళలకు రిజర్వు చేయబడతాయి. రిజర్వేషన్లు 15 సంవత్సరాల పాటు అమలులో ఉంటాయని చట్టంలో పేర్కొన్నారు. ఈ చట్టాన్ని ఆమోదించిన తర్వాత సేకరించిన జనాభా లెక్కల ప్రాతిపదికగా లోక్‌సభ, శాసనసభల స్థానాలను పునర్వవస్థీకరణ చేసి, ఆ ప్రాతిపదికపై మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం చెప్పింది.

2024 పార్లమెంటు, శాసనసభల ఎన్నికలలోనే ఈ చట్టాన్ని అమలు చేయాలని ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. కాని జనాభా లెక్కలు, నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ పేరుతో ప్రభుత్వం చట్టం అమలును వాయిదా వేసింది. అమలును వాయిదా వేసిన ప్రభుత్వమే ఇపుడు చట్టం అమలుకు అందరూ మద్దతివ్వాలని లేఖలు రాయటం హాస్యాస్పదంగా ఉన్నది. లేని నెపాన్ని ప్రతిపక్షాలపై మోపి, లబ్ధి పొందాలనే హ్రస్వదృష్టి మినహా, విశాల దృక్పథంతో ఆలోచించే పరిపక్వత మోడీకి లేదు.బెంగాల్ వామపక్ష ప్రభుత్వం మహిళలకు ×మొదట రిజర్వేషన్లు కల్పించింది. చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలన్న భావన బిజెపికి ఏ కోశానా లేదు. 1977లో పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వచ్చిన వామపక్ష ప్రభుత్వం మొదటగా పంచాయతీ, సమితి, జిల్లా పరిషత్‌లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించింది. తర్వాత దానిని 50 శాతానికి పెంచింది. పశ్చిమ బెంగాల్‌ను స్ఫూర్తిగా తీసుకొని నాటి ప్రధాని రాజీవ్ గాంధి దేశ వ్యాపితంగా స్థానిక సంస్థలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు కోసం 73, 74 రాజ్యాంగ సవరణలు తీసుకొచ్చారు. రాజ్యాంగ సవరణల తర్వాత దేశమంతటా స్థానిక సంస్థలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయి.

స్థానిక సంస్థలతో పాటు పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కావాలనే డిమాండ్ ఊపందుకుంది. 1996లో దేవెగౌడ ప్రధానిగా ఉన్నపుడు మహిళా రిజర్వేషన్ బిల్లును మొదటగా పార్లమెంటులో ప్రవేశపెట్టారు. తర్వాత మరికొన్ని సార్లు కూడా లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినప్పటికీ బిజెపితో పాటు సమాజ్‌వాది, ఆర్‌జెడి లాంటి ప్రతిపక్షాలు కూడా సహకరించక పోవటంతో ఆమోదం పొందలేదు. ప్రతిసారీ ప్రభుత్వం బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టటం, తర్వాత సభ వాయిదాలు పడి, సభ కాల పరిమితి ముగిసిపోవటంతో బిల్లు కూడా మురిగిపోయేది. 2002లో పార్లమెంటులో ఈ బిల్లును ప్రవేశపెట్టినపుడు పూర్తి మద్దతు ఇస్తామని కాంగ్రెస్, వామపక్షాలు వాజ్‌పేయి ప్రభుత్వానికి హామీ ఇచ్చాయి. కాని ప్రభుత్వం బిల్లును ఆమోదించటానికి చొరవ తీసుకోలేదు. 2003లో బిల్లును రెండుసార్లు తిరిగి ప్రవేశపెట్టిన తర్వాత ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి, బిల్లును ఆమోదిస్తామని చెప్పింది. కాని ఆ తర్వాత బిల్లును వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ మనోహర్ జోషి ప్రకటించారు. కాంగ్రెస్ బిల్లును అడ్డుకుంటున్నదని, 2004 ఎన్నికలలో పూర్తి మెజారిటీ సాధించిన తర్వాత బిల్లును ఆమోదిస్తామని ఎన్నికలకు కొద్ది రోజుల ముందు వాజ్‌పేయి ప్రకటించారు. కాని 2005లో పార్లమెంటులో తిరిగి బిల్లును ప్రవేశపెట్టగా, కుల ప్రాతిపదికపై బి.సి మహిళలకు కోటాలో ప్రత్యేక కోటా ఇవ్వాలని ఉమా భారతి, ఇతర బిజెపి నాయకులు డిమాండ్ చేసి బిల్లుకు ఆటంకం కల్పించారు. సమాజ్‌వాది, ఆర్‌జెడి తదితర పార్టీలు కూడా ఆటంకాలు కల్పించినప్పటికీ, బిజెపి పూర్తి మద్దతిచ్చి, నిజాయితీగా వ్యవహరించినట్లైతే మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పుడో ఆమోదం పొందేది.

యుపిఎ ప్రభుత్వం 2008లో ఈ బిల్లును మొదట రాజ్యసభలో ప్రవేశపెట్టింది. 2010 మార్చి 9వ తేదీన రాజ్యసభ ఈ బిల్లును మూడింట రెండొంతుల మెజారిటీతో ఆమోదించింది. ఆమోదానికి ముందు బిల్లుపై రెండు రోజులు చర్చ జరిగింది. చర్చ సందర్భంలో నాటకీయ సన్నివేశాలతో పాటు హింసాత్మక ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. కొందరు ఎంపీలు పరస్పరం దూషించుకోవటంతో పాటు చేయి చేసుకొనే పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో రాజ్యసభలో మహిళా రిజర్వేషన్ చట్టాన్ని ఆమోదించినప్పటికీ లోక్‌సభ ఆమోదించలేదు. మహిళా రిజర్వేషన్ల కోసం మహిళలు, వామపక్షాలు, ప్రజల నుండి ఒత్తిడి పెరుగుతుండటం, నాడు పార్లమెంటులో గణనీయ శక్తిగా ఉన్న వామపక్షాలు పూర్తి మద్దతివ్వటంతో ఇక వాయిదా వేయటం బిజెపికి సాధ్యం కాలేదు. తప్పనిసరి పరిస్థితులలో 2023లో ఆమోదించినా, అమలుకు ఆటంకాలు కల్పించింది. ఇపుడు రాజకీయ ప్రయోజనాల కోసం తక్షణం అమలు చేయాలని మోడీ యాగీ చేస్తున్నారు. మనువాద దృక్పథం జీర్ణించుకుపోయిన బిజెపి మహిళలు రాజకీయంగా ఉన్నత స్థానాలలోకి రావటాన్ని అంగీకరించదు. మహిళలను అవమానించటం, వారిని వేధించటం బిజెపి, ఆ పార్టీ సోషల్ మీడియా విభాగానికి, వారి నాయకులకు నిత్యకృత్యంగా ఉన్నది. 2002లో గుజరాత్‌లో మహిళలపై అత్యాచారాలు, హింసాకాండను ఏ విధంగా కొనసాగించారో దేశమంతా చూసింది. మోడీ ముఖ్యమంత్రిగా ఉండగానే ఈ దారుణాలు జరిగాయి. బాధితులకు సహాయం చేస్తున్న తీస్తా సెతల్వాద్ లాంటి స్వచ్ఛంద సేవకులను, రాణా ఆయూబ్ లాంటి జర్నలిస్టులను వెంటాడి వేధిస్తున్నారు. సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్ లాంటి క్రీడాకారులను బిజెపి నాయకుడు, రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు వేధిస్తున్నాడని రోజుల తరబడి రోదించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదు. మణిపూర్‌లో మహిళలపై అత్యాచారం, నగంగా ఊరేగించటం వంటి వాటికి పాల్పడిన వారిపై ఆ ప్రభుత్వం ఏ మాత్రం చర్యలు తీసుకోలేదు. మతం, ప్రాంతం, గుర్తింపు ఆధారంగా బిజెపి వ్యవహరిస్తున్నది. తమకు కాని మతం, ప్రాంతం వారైతే ఎటువంటి దారుణాలు జరిగినా పట్టించుకోవటం లేదు. గుర్తింపు ఏదైనప్పటికీ మహిళలు మహిళలే. ఒక మహిళ గౌరవాన్ని కాపాడలేని వారు ఇతర మహిళలకు రక్షణ కల్పిస్తారన్నది కల్ల. మహిళల గౌరవాన్ని కాపాడలేని వారు వారిని రాజకీయ అధికారంలో భాగంగా చేసుకుంటారనేది కూడా నమ్మలేం. కాని ప్రస్తుతం మన దేశంలో అమలులో ఉన్న పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళల ఓట్లు సంపాదించాలంటే వారికి రిజర్వేషన్లు, కొంత మేరకు అధికారంలో భాగం కల్పించటం తప్పనిసరి. అందువలన మనువాదం అమలు కోసం సన్నాహాలు చేస్తున్న బిజెపి కూడా మహిళలకు అధికారంలో భాగం కల్పించటం గురించి మాట్లాడుతున్నది. అందువలన మహిళా బిల్లుపై బిజెపి చేస్తున్న ప్రచారం ఎన్నికల లబ్ధి కోసం మినహా నిజంగా మహిళలకు అధికారంలో భాగం పంచటం కోసం చేస్తున్నది కాదు. మహిళలలో పెరుగుతున్న చైతన్యం, వామపక్ష ఉద్యమాల ప్రభావం, బిజెపికి తగ్గుతున్న ప్రజల మద్దతు ఇటువంటి విన్యాసాలు చేయక తప్పని పరిస్థితులను ఆ పార్టీకి కల్పిస్తున్నాయి. బిజెపి ఎటువంటి వాగ్దానాలు చేసినప్పటికీ మహిళల హక్కుల సాధన కోసం జరుగుతున్న పోరాటాలను అడ్డుకోవటం, దారి తప్పించటం ఆ పార్టీకి సాధ్యం కాదు.

# డీలిమిటేషన్ ఏపీ ప్రయోజనాలను దెబ్బతీస్తుంది

నియోజకవర్గాల పునర్విభజన అంశంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబుకు మూడు పేజీల బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 2011 జనాభా లెక్కల ఆధారిత పునర్విభజన ప్రక్రియ రాష్ట్ర ప్రయోజనాలను దారుణంగా దెబ్బతీస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రతిపాదనల వల్ల ఆంధ్రప్రదేశ్ తన రాజకీయ ప్రభావాన్ని కోల్పోవడమే కాకుండా, వేల కోట్ల రూపాయల ఆర్థిక అవకాశాలను కూడా నష్టపోతుందని షర్మిల హెచ్చరించారు. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు పెద్ద ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు, ముఖ్యంగా ఏపీకి అన్యాయం చేసే ఈ డీలిమిటేషన్ ప్రక్రియను ముఖ్యమంత్రిగా చంద్రబాబు బహిరంగంగా, నిస్సంకోచంగా వ్యతిరేకించాలని ఆమె కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పార్టీలకతీతంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 25 మంది లోక్‌సభ సభ్యులు, 11 మంది రాజ్యసభ సభ్యులను ఏకతాటిపైకి తీసుకురావాలని సూచించారు. పార్లమెంటులో ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసేలా అందరినీ ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై చర్చించేందుకు అత్యవసరంగా ఒకరోజు ప్రత్యేక శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని షర్మిల కోరారు. డీలిమిటేషన్ ఫ్రేమ్‌వర్క్‌ను తిరస్కరిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి, దానిని కేంద్రానికి పంపాలని సూచించారు. ఇది కేవలం రాజకీయ నిర్ణయం మాత్రమే కాదని, భావితరాల భవితను కాపాడే రాజ్యాంగ బాధ్యతని ఆమె గుర్తు చేశారు. కేంద్రంలో అధికార కూటమిలో భాగస్వామిగా ఉన్న టీడీపీ, రాష్ట్ర హక్కుల కోసం గట్టిగా నిలబడాలని ఈ లేఖ ద్వారా ఆమె విజ్ఞప్తి చేశారు.

## క్రీడా దిగ్గజాలతో నారా లోకేశ్ ముఖాముఖి... సూచనలు, సలహాలు స్వీకరణ

- మొదటి పేజి తరువాయి

బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు ఇష్టమైన క్రీడలో శిక్షణ ఇవ్వాలని సూచించారు. భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ వేసవి శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. అర్జున అవార్డు గ్రహీత కరణం మల్లేశ్వరి మాట్లాడుతూ, ఢిల్లీ స్పోర్ట్స్ యూనివర్సిటీ తరహాలో ఏపీలోనూ క్రీడాకారుల కోసం ప్రత్యేక కరిక్యులమ్ రూపొందించే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

గతంలో తనకు మంత్రి లోకేష్ అండగా నిలిచారని ప్రముఖ అథ్లెట్ యర్రాజీ జ్యోతి గుర్తుచేసుకున్నారు. అథ్లెటిక్స్‌తో పాటు ఇతర క్రీడలకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు. డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద 421 మందికి ఉద్యోగాలు కల్పించడం పట్ల ఖోఖో క్రీడాకారుడు శివారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని హాకీ క్రీడాకారులను ప్రోత్సహించాలని హాకీ క్రీడాకారిణి రజని కోరారు. 2028 ఒలింపిక్స్‌కు సిద్ధమవుతున్న తనకు ప్రభుత్వం ఆర్థిక సాయం ల

అందించాలని బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సూర్య చరిష్మ అభ్యర్థించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో క్రీడారంగం మళ్లీ అభివృద్ధి పథంలో పయనిస్తుందని పలువురు క్రీడాకారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కిడాంబి శ్రీకాంత్, ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి, లలిత్ బాబు, షేక్ అర్షద్‌తో పాటు పలువురు క్రీడాకారులు, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పాల్గొన్నారు.

# రామాలయ నిర్మాణానికి కోటి రూపాయల విరాళాలు

పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో రామాలయ పునర్నిర్మాణం కోసం భక్తుల నుంచి కోటి రూపాయల విరాళాలు సమకూరాయని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు వెల్లడించారు. ఈ ఆలయ నిర్మాణానికి సంబంధించి హైకోర్టులో జరుగుతున్న విచారణపై ఆయన ఈరోజు స్పందించారు. త్వరలోనే అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతో అత్యంత వైభవంగా ఆలయాన్ని నిర్మిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఆకివీడులో పురాతన రామాలయం ఉందనే విషయం సాక్షి మీడియా కథనాల ద్వారానే తనకు మొదట తెలిసిందని, అయితే అక్కడకు వెళ్లినప్పుడు తనపై దాడి చేయించారని రఘురామ ఆరోపించారు. అనుమతి లేకుండా ఆలయం నిర్మిస్తున్నారని న్యాయవాది జడా శ్రవణ్ మరికొందరు హైకోర్టులో పిటిషన్ వేశారని, దీనిపై నేడు విచారణ జరిగిందని తెలిపారు. ఆలయం, మసీదు లేదా చర్చి.. ఏదైనా సరే జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరని, చట్టబద్ధంగానే రామాలయ నిర్మాణం చేపడతామని కోర్టుకు విన్నవించినట్లు చెప్పారు.ఆలయ నిర్మాణానికి నిబంధనలు గుర్తు చేస్తున్నారని, కానీ కొందరు నిర్వహిస్తున్న చర్చిలకు మాత్రం ఎటువంటి అనుమతులు లేవని రఘురామ ఆరోపించారు. తాడేపల్లిగూడెంలో మీటింగ్ హాల్ పేరుతో అనుమతి తీసుకుని చర్చిగా మార్చారని, దీనిపై అధికారులు నోటీసులు ఇచ్చినా స్పందన లేదని మండిపడ్డారు.నంబూరు వద్ద ఉన్న కల్వరి టెంపుల్‌తో సహా పలు ప్రాంతాల్లో ప్రార్థనా మందిరాలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నారని, ఇలాంటి అక్రమ నిర్మాణాలపై అధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## దొంగల్లా ఎత్తుకెళ్లడం దేనికి?

## పూడి శ్రీహరి అరెస్టుపై పేర్ని నాని నిప్పులు

- మొదటి పేజి తరువాయి

ఎదిగిన వ్యక్తిని ఉగ్రవాదిలా చిత్రీకరిస్తూ కంప్యూటర్లు, ఫోన్లు సీజ్ చేయడం దారుణమన్నారు.

జగన్ చుట్టూ ఉన్నవారిని భయపెట్టాలనే కుట్రతోనే 20 నెలలుగా తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలతో, జగన్ వెంట జెండా మోసేవారిని ఆపలేరని స్పష్టం చేశారు. "శ్రీహరిని 15 రోజులు జైల్లో పెట్టగలరు, అంతకంటే ఏం చేయగలరు? జైలు నుంచి వచ్చాక ఆయన మళ్ళీ జగన్ కోసమే పనిచేస్తారు" అని అన్నారు. లోకేశ్ మాటలు విని పోలీసు వ్యవస్థను పతనావస్థకు తీసుకెళుతున్నారని, దీని పర్యవసానాలను చంద్రబాబు అనుభవించక తప్పదని హెచ్చరించారు. రాజకీయ కక్షల కోసం పోలీసులను వాడుకున్న ఏ ప్రభుత్వం కూడా బతికి బట్టకట్టలేదని గుర్తు చేశారు.ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నిస్తున్నందుకే అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని, ప్రజలు ఇప్పటికే చంద్రబాబుకు మంగళహారతి పాడేందుకు సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలని, అధికార దుర్వినియోగానికి పాల్పడవద్దని చంద్రబాబు, లోకేశ్ లకు హితవు పలికారు. పోలీసులు కూడా అతిగా వ్యవహరించి భవిష్యత్తులో ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దని సూచించారు.

## పల్లె ప్రజల కోసం 62 అన్న క్యాంటీన్లు ప్రారంభం...

- మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేసిన గ్రామీణ అన్న క్యాంటీన్‌ను ఆయన కార్మికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ.5 వెచ్చించి టోకెన్ కొనుగోలు చేసి, అక్కడి కార్మికులతో కలిసి భోజనం చేశారు. అంతకుముందు, క్యాంటీన్‌కు వచ్చిన పేదలకు, కార్మికులకు ఆయనే స్వయంగా వడ్డించారు.ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ, "పేదవాడి ఆకలి తీర్చడానికే ప్రజా ప్రభుత్వం అన్న క్యాంటీన్లు తెచ్చింది. ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం ఇచ్చి ఆహార భద్రతకు నాంది పలికారు. అదే స్ఫూర్తితో సంక్షేమాన్ని కొనసాగిస్తున్నాం" అని అన్నారు. 2024లో అధికారంలోకి రాగానే తొలుత పట్టణాల్లో, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. కొత్తగా 62 గ్రామీణ క్యాంటీన్లు ప్రారంభం కావడంతో, రాష్ట్రంలో మొత్తం క్యాంటీన్ల సంఖ్య 269కి చేరిందని, త్వరలో మరో 5 సిద్ధమవుతాయని వివరించారు.అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రోజూ 2.10 లక్షల మంది ఆకలి తీర్చుకుంటున్నారని, దీనికోసం ప్రభుత్వం రోజుకు రూ.54 లక్షలకు పైగా ఖర్చు చేస్తోందని సీఎం తెలిపారు. నాణ్యమైన భోజనం అందించడంలో అక్షయపాత్ర ఫౌండేషన్ సేవలను ఆయన అభినందించారు. కొత్తగా ప్రారంభించిన క్యాంటీన్ల నిర్మాణానికి రూ.43 కోట్లు, వాటి నిర్వహణకు ఏడాదికి అదనంగా రూ.58 కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. "గత పాలకులు అన్న క్యాంటీన్లను మూసివేసి పేదల పొట్టగొట్టారు. వారికి విధ్వంసం, హింస, కూల్చడం మాత్రమే తెలుసు. అందుకే ఆ పార్టీ పేరును 'గొడ్డలి పార్టీ'గా మార్చుకోవాలి. ఒక రాజకీయ పార్టీగా ఉండే అర్హతను వైసీపీ కోల్పోయింది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రవీణ్, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు సీఎం చంద్రబాబు ద్రోహం

- మొదటి పేజి తరువాయి

ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వం మత్స్యకారులకు మేలు చేయకపోగా, వారి పొట్ట కొడుతోందని విమర్శించారు. జువ్వలదిన్నె నుంచి మత్స్యకారులను తరిమివేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు.మార్చి 12న నారా లోకేశ్ జువ్వలదిన్నెను సందర్శించగా, 16న ఇక్కడ సీజ్ చేసిన బోట్లు ఎత్తుకెళ్లిపోయారని జగన్ ఆరోపించారు. అధికారంలో ఉన్న పెద్దలే ఈ దొంగతనం చేశారని, అందుకే ఒక్కరినీ అరెస్టు చేయలేదని అన్నారు. బోట్లు ఎత్తుకెళ్లేవారికి ముఖ్యమంత్రి కొడుకు ఆశీస్సులు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు.మూడేళ్లు కళ్లు మూసి తెరిచేలోగా గడిచిపోతాయని, ఆ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని జగన్ ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే ప్రైవేట్ డిఫెన్స్ కంపెనీని ఇక్కడి నుంచి తరలిస్తామని హామీ ఇచ్చారు. ఫిషింగ్ హార్బర్లు మత్స్యకారుల హక్కు అని, వాటిని చంద్రబాబు తాత కూడా వారి నుంచి తీసుకోలేరని జగన్ స్పష్టం చేశారు.

## ఈ 9 పనులు చేస్తామని మాటివ్వండి

- మొదటి పేజి తరువాయి

ఈ ప్రమాణాలను శ్రద్ధగా, నిజాయతీగా పాటిస్తే కర్ణాటకతో పాటు దేశ అభివృద్ధీ వేగంగా జరుగుతుంది" అని మోదీ వెల్లడించారు. ప్రధాని అడిగిన హామీలు ఏంటంటే..

నీళ్లను వృథా చేయకుండా పొదుపుగా వాడదాం.

పబ్లిక్ ప్రదేశాల్లో పరిశుభ్రతను పాటిద్దాం

అమ్మ పేరుతో మొక్కలు నాటుదాం.

'వోకల్ ఫర్ లోకల్' స్వదేశీయతను చాటి చెబుదాం.

జాతీయ పర్యావరణ రంగాన్ని అభివృద్ధి చేద్దాం.

రసాయనాలు లేకుండా పంట సాగు చేద్దాం.

ఆహారంలో మిల్లెట్స్‌ని భాగం చేసుకుందాం.

నూనె పదార్థాలను పూర్తిగా తగ్గిద్దాం.

ఫిట్‌గా, బరువుని అదుపులో ఉంచుతూ, ప్రకృతికి సేవ చేద్దాం

ఇక, ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా కొన్ని కోట్ల మంది ప్రజలకు ఉచితంగా వైద్య సౌకర్యం అందిస్తున్నామని మోదీ ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రస్తుతం ఈ పథకం కింద 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు కూడా అవకాశం కల్పించామని గుర్తుచేశారు.

# మళ్లీ తోక జాడిస్తున్న పాక్...

## భారత్‌లో చొరబడేందుకు 800 మంది టెర్రరిస్టులు సిద్ధం!

- మొదటి పేజి తరువాయి

పునరుద్ధరిం చినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.ప్రస్తుతం ప్రపంచ దేశాల దృష్టి మధ్యప్రాచ్య సంక్షోభంపై కేంద్రీకృతమై ఉండటం, అదే సమయంలో భారత్‌లో పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో ఇదే అదునుగా భావించి పాక్ ఈ కుట్రకు పాల్పడుతోందని ఓ అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని వాడుకొని భారీ ఎత్తున ఉగ్రవాదులను కశ్మీర్‌లోకి పంపాలని ఐఎస్ఐ, పాక్ సైన్యం భావిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని లాంచ్‌ప్యాడ్‌లకు ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులను తరలించి, చొరబాటుకు సిద్ధంగా ఉంచారని సమాచారం.ఇటీవలి కాలంలో భారత భద్రతా బలగాల అప్రమత్తతతో పలు చొరబాటు యత్నాలు విఫలమయ్యాయి. దీంతో పాక్ తన వ్యూహాన్ని మార్చుకుంది. ఇప్పుడు ఒకేసారి పలు ప్రాంతాల నుంచి 10 నుంచి 15 మంది చొప్పున ఉగ్రవాదుల బృందాలను పంపి, భద్రతా బలగాల దృష్టిని మరల్చాలని చూస్తోంది. ఈ పద్ధతిలో కనీసం కొందరైనా లోపలికి ప్రవేశించగలరని వారు భావిస్తున్నారు.గతేడాది భారత బలగాలు నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ఉగ్రవాద మౌలిక సదుపాయాలు దెబ్బతినడంతో పాక్‌పై ఒత్తిడి పెరిగింది. దీంతో కశ్మీర్‌లో కార్యకలాపాలు నిలిచిపోవడంపై లష్కరే తోయిబా వంటి ఉగ్రవాద సంస్థల నుంచి ఐఎస్ఐపై ఒత్తిడి వస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక నెట్‌వర్క్‌లు బలహీనపడటంతో, సరిహద్దుల నుంచి శిక్షణ పొందిన, యుద్ధ నైపుణ్యం ఉన్న ఉగ్రవాదులను పంపి భారీ దాడులకు పాల్పడాలని ఐఎస్ఐ యోచిస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

## ఇరాన్‌కు ఇక ఆయుధాలు పంపబోమని చైనా చెప్పింది

- మొదటి పేజి తరువాయి


చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధిని శాశ్వతంగా తెరిచి ఉంచేందుకు తాను చేస్తున్న ప్రయత్నాలకు చైనా మద్దతు తెలిపిందని ఆయన పేర్కొన్నారు.ఈ విషయంపై తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "ఇకపై హర్మూజ్ ను మూసి ఉంచడం జరగదు. హర్మూజ్ జలసంధిని నేను శాశ్వతంగా తెరుస్తుండటం చైనాకు చాలా సంతోషాన్నిచ్చింది. అమెరికాతో పాటు ప్రపంచం కోసం నేను ఈ పని చేస్తున్నాను. వారు ఇరాన్‌కు ఆయుధాలు పంపబోమని అంగీకరించారు" అని ఆయన రాసుకొచ్చారు.ప్రపంచ ఇంధన సరఫరాలో హార్మూజ్ జలసంధి చాలా కీలకమైనది. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగాయి. మరోవైపు, చైనా ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తోందంటూ గతంలో వార్తలు వచ్చిన నేపథ్యంలో ట్రంప్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో తనకున్న సంబంధాల గురించి కూడా ట్రంప్ ప్రస్తావించారు. "నేను చైనా వెళితే అధ్యక్షుడు షీ జిన్ పింగ్ నన్ను గట్టిగా ఆలింగనం చేసుకుంటారు. మేమిద్దరం కలిసి తెలివిగా పనిచేస్తున్నాం. ఇది యుద్ధం కన్నా మంచిది కదా?" అని వ్యాఖ్యానించారు. అయితే, అవసరమైతే యుద్ధానికి కూడా అమెరికా సిద్ధమేనని హెచ్చరించారు.కాగా, అమెరికాతో ఇరాన్ చర్చలకు పాకిస్థాన్ మధ్యవర్తిత్వం నెరుపుతున్నప్పటికీ, ఇరాన్ ను చర్చల వరకు తీసుకురావడం వెనుక చైనా హస్తం ఉందని ఇప్పటికే పలు కథనాలు వచ్చాయి. తెరవెనుక చైనా మంత్రాంగం నడుపుతోందని భావిస్తున్నారు. ఈ క్రమంలో, ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## సత్యసాయి జిల్లాలో భారీ పేలుడు.. ఐదుగురి మృతి...

- మొదటి పేజి తరువాయి

మృతి చెందారు. ఈ ఘోర ప్రమాదంలో మరో 20 మంది గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలు సృష్టించింది.వివరాల్లోకి వెళితే, కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ కూలీ ఇంట్లో మంగళవారం ఈ దుర్ఘటన జరిగింది. ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన నాలుగు డిటోనేటర్లు మొదట పేలాయి. ఈ పేలుడు ధాటికి మంటలు చెలరేగి, అక్కడే ఉన్న గ్యాస్ సిలిండర్లకు అంటుకున్నాయి. దీంతో భారీ శబ్దంతో పేలుడు సంభవించి, ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు.ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో 12 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఈ దుర్ఘటనపై మంత్రి సత్యకుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, అక్రమంగా డిటోనేటర్లు ఎందుకు నిల్వ ఉంచారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# కేజీ జీడి పిక్కలు 152 రూపాయలు



వై రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 15: కేజీ జీడి మామిడి పిక్కలు బుధవారం 152 రూపాయలకు కొనుగోలు చేయడం జరిగిందని ఎస్ వి ఎం డి ఎంటర్ప్రైజెస్ కొనుగోలు చేయడం జరుగుతుందని కోటేశ్వరరావు తెలిపారు.

తాము శ్రీ వెంకట మంగాదేవి ఎంటర్ప్రైజెస్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం వచ్చే జీడి మామిడి పిక్కలలో క్వాలిటీ లేదని, కటింగ్ కు రావడం లేదని తెలిపారు. ప్రస్తుతం బుధవారం మార్కెట్లో కేజీ జీడి మామిడి పిక్కలు 152 రూపాయలు ధర పలుకుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి ఇదేవరకు జీడిపెక్కల కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి



జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్



**చింతూరు, పెన్ పవర్ ఏప్రిల్ 15:**పోలవరం జిల్లాలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన ప్రజా సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరించి, మిగిలిన వాటికి తగిన పరిష్కార మార్గాలు అన్వేషించి సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. బుధవారం చింతూరు ఐటిడిఏ సమావేశపు మందిరంలో వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వారం సుమారు 223 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. ప్రతి దరఖాస్తును పూర్తిస్థాయిలో పరిశీలించి దరఖాస్తుదారుల అర్హతల మేరకు సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టు పరిశ్రమ రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి రావలసిన బకాయిలను చెల్లించాలని కొక్కెరపాటి రవీంద్ర కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా చింతూరు మండలంలోని నర్సింగ్‌పేట గ్రామానికి సంబంధించిన భూభాగాన్ని కాంటూరులో చేర్చి సర్వే నిర్వహించి నష్టపరిహారం చెల్లించాలని రవ్వ రాజయ్య, తుర్రం శేఖర్ తదితరులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రుక్మాంగ దయ్య, పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు షరీఫ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పి. సరిత, జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్, ఏజెన్సీ గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు సంచాలకులు దాసరి రత్నాకరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం, ప్రజా ఫిర్యాదుల నోడల్ అధికారి టి. శ్రీనివాస్ విశ్వనాథ్, జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్, తహసీల్దార్ హుస్సేన్, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు మురళి, సమగ్ర శిశు అభివృద్ధి సేవల ప్రాజెక్టు సంచాలకులు కె. ఉమా, సత్యనారాయణ, విభాగీయ పౌర సరఫరా అధికారి విజయభాస్కర్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ విజేత మల్లవరం.



**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 15:--**భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ గత కొద్ది రోజులుగా మండలంలోని మల్లవరం లో జరిగింది. ఫైనల్ మ్యాచ్ చిన్నూరు వర్సెస్ మల్లవరం సీనియర్ టీం మధ్య జరిగగా మల్లవరం సీనియర్ టీం విజయం సాధించిందని నిర్వాహకులు తెలిపారు. గత 12 రోజులుగా ఎంతో ఆనందంగా ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ మ్యాచ్ లో ఫైనల్ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన మల్లవరం సీనియర్ టీం లో సాలెం 20 పరుగులు, శామ్యూల్ 32 పరుగులు నాని 27 పరుగులు విజయ్ కుమార్ 14 పురుగులతో 14 ఓవర్లకు గాను 103 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ మొదలుపెట్టిన చిన్నూరు వరుస క్రమంలో వికెట్లు కోల్పోతూ వచ్చింది. మొదటి ఓవర్ మొదటి బంతికే సీనియర్ బౌలర్ రాణా ప్రతాప్ చక్కటి క్యాచ్ తో వికెట్లు పతనానికి నాంది పలికారు. బ్యాటింగ్ లో కూడా రాణించిన శామ్యూల్, నాని బౌలింగ్ లో కూడా రాణించి తలో మూడు వికెట్లు తీయడం జరిగింది. చిన్నూరు వారు 9.2 ఓవర్లకు 64 పరుగులతో ఆలౌట్ అవడం జరిగింది. మ్యాచ్ మొత్తం బాగా రాణించిన సామ్యూల్ కి మేన్ ఆఫ్ ది మ్యాచ్, టోర్నమెంట్ అంతా రాణించిన చిన్నూరు టీం కెప్టెన్ అయిన సంతోష్ కి మేనేజ్ ది సిరీస్ ఇవ్వడం జరిగింది. విజయం సాధించిన మల్లవరం సీనియర్ టీంకు 20000 రూపాయలు ప్రైజ్ మనీ మరియు షీల్డ్, రన్నర్ గా నిలిచిన చిన్నూరు టీంకు 13 వేల రూపాయలు ప్రైజ్ మనీ మరియు షీల్డ్ ఇవ్వడం జరిగింది. ఫైనల్ చేరిన రెండు టీం లకు మరియు ఈ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టీం లో పాల్గొన్న ప్రతి గ్రామ ఆటగాళ్లకు నిర్వాహకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆవ భూముల్లో సాగు ఉన్నట్టా లేనట్టా..



**ఎటు తేల్చని అధికారులు..**



**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రిల్ 15:** ఆవ భూముల్లో సాగు ఉన్నట్టా లేనట్టా ఎటు తేల్చకుండా ఎటువంటి సమాచారం లేకుండా తాపీగా సాగుతుంది. ఆవ భూముల్లో మొక్కజొన్న సాగు చేసిన ఆనవాళ్లు గుర్తించినప్పటికీ అక్కడ సాగు లేకపోవడం అవశేషాలు మాత్రమే కనిపించడం జరిగింది. ఆ సాగు ఎవరు చేశారో తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆవ భూముల్లో యూకలిప్టస్ మొదలగు పంటలు సాగు జరుగుతున్నట్లు డ్రోన్ కెమెరా ద్వారా గుర్తించామని, ఆవ భూముల్లో కొంతమంది అక్రమంగా సాగు చేస్తున్న వారిని గుర్తించమని తమ వద్ద కొంతమంది పేర్లు వచ్చాయని సాగును గుర్తించి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుకొండ తాసిల్దార్ కు చెప్పుకొచ్చారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా ఎమ్మెల్యే బలరామకృష్ణ తీసుకుని వెళ్లారు. ఎమ్మెల్యే నేరుగా వచ్చి చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఎవరిపై కూడా చర్యలు తీసుకున్న ఆనవాళ్లు కూడా లేవని పలువురు అభిప్రాయపడుతున్నారు. దీనిపై తాసిల్దార్ కలెక్టర్ ఎటువంటి నివేదిక అందజేశారో ఇప్పటికీ కూడా గోప్యంగా ఉంచారు.

## అబ్దుల్,కలాం పాఠశాలో గ్రాడ్యుయేట్,డే వేడుకలు




- **బాలలహక్కుల కమిషన్,సభ్యులు గాంధీబాబు**
- **అబ్దుల్ కలాం పాఠశాల కరస్పాండెంట్ సాదత్,**

**వి.ఆర్.పురం పెన్.పవర్.ఏప్రిల్.15:**పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాల్యంలో నిర్వహించే ఇటువంటి ప్రోత్సాహక కార్యక్రమాలే పునాది అని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు అన్నారు.ముఖ్యఅతిథులుగా బాలల హక్కుల కమిషన్, సభ్యులు ఉండవల్లి గాంధీబాబు,పాల్గొని,అబ్దుల్,కలాం పాఠశాలో ఘనంగా నిర్వహించిన,గ్రాడ్యుయేట్,డే వేడు కలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వి.గాంధీ బాబు మా ట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్నినింపేందుకు,పాఠ శాలకు ఉత్సాహంగా రావడానికి ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.తల్లి ఒడి,మొదటి పాఠ శాల పిల్లల ఎదుగు దలలోతల్లిదండ్రుల పాత్రను వివరిస్తూ తెలియజేశారు. ప్రతి బిడ్డకు ఇల్లే మొ దటి పాఠశాల,తల్లి ఒడి మొదటి గురువు,పిల్లలకు అన్ని వసతులు కల్పిస్తు న్నాము.కదా అని వారిని ఇష్టానుసా రంగా వదిలేయ కూడదు.ప్రతిరోజూ పాఠశాలలో ఏం నేర్చుకున్నారు.ఏయే కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అన్న విషయాలను అడిగి తెలుసుకోవాలి. వారి చిన్న చిన్న విజయాలను అభి నంది స్తూ మార్గ దర్శ కులుగా నిల వాలని,పిలుపు నిచ్చారు. బాల్య వివాహాలు, సామాజిక శాపం,చిన్నవయస్సులోనే పిల్లలకు వివాహాలు చేసి వారి భవిష్యత్తును అంధకారం చేయవద్దని,హెచ్చరించారు. బాల్య వివాహాల వల్ల శారీరక, మానసిక ఎదుగుదల కుంటుపడుతుందని,చదువు కోవా ల్సిన వయసులోవారిపై అదనపు భారం వేయడం నేర మని,గుర్తుచేశారు.బాలలు తమహక్కులను తెలుసు కుని,ఉన్నత శిఖరాలను అధిరో హించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,కోరారు.పాఠశాల కరస్పాండెంట్,సాదత్, మాట్లాడుతూ తమ విద్యాలయం లోఉన్నత ప్రమాణా లతో విద్యాబుద్ధులునేర్పివిద్య అనేది కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాదని,మన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే గొప్ప సాధనం,మీరు నేర్చుకున్న జ్ఞానం మీ జీవితాన్ని మాత్రమే కాకుండాసమాజాన్ని కూడామారుస్తుందని అన్నారు.సీని యర్ లెక్చరర్ ఎల్.ఎస్.ఆర్.మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ,కృషి,లక్ష్యసాధన ముఖ్యమని పేర్కొన్నారు. విఫలమైతే భయపడకండి, ప్రతి ఓటమి ఒక పాఠం.మీరు మీ లక్ష్యాలపై దృష్టి పెట్టి కష్టపడితే విజయం తప్పకుండా మీ సొంతమవుతుందని,వివరించారు.భవిష్యత్తులో మంచిపౌరులుగా ఎదిగి,దేశాభివృద్ధికి తోడ్ప డాలని,తల్లి దండ్రులను,గురువులను,ఎప్పటికీ మరవ కూడదని, సూచించారు.ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలకు పెద్దవారికి స్నాతకోత్సవంలో పట్టాప్రధానం చేసినట్టు వారికీ సర్టి ఫికెట్లు,అందజేశారు.ఈకార్యక్రమంలోప్రధాన ఉపాధ్యాయురాలు మాదిరెడ్డి లక్ష్మి,పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తాడ కేజీబీవీ బైపీసీ విద్యార్థుల ప్రతిభ మెరుగు





**గంగవరం, పెన్ పవర్ ఏప్రిల్ 15**: గంగవరం మండలంలోని కొత్తాడ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం లో 2026 ఇంటర్మీడియట్ బైపీసీ ఫలితాలు విశేషంగా నమోదయ్యాయి. మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యాసంస్థకు కీర్తి తీసుకొచ్చారు.బైపీసీ మొదటి సంవత్సరం పరీక్షలకు 36 మంది విద్యార్థినులు హాజరుకాగా, వారిలో 29 మంది ఉత్తీర్ణులై 80 శాతం ఫలితాన్ని సాధించారు. ఈ విభాగంలో వై. వీర గంగాభవాని 363 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది.

ఇక రెండో సంవత్సరం విషయానికి వస్తే, 35 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరై అందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాన్ని నమోదు చేశారు. ఈ విభాగంలో టి. చంద్రకళ 918 మార్కులతో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ చాటింది.మొత్తంగా కేజీబీవీ గంగవరం బైపీసీ విభాగం 91.8 శాతం ఫలితాన్ని సాధించడం విశేషం. విద్యార్థినుల ఈ విజయానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.




# గోకులాలలో నిధులు స్వాహ నిజమేనా..?

**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 15:**మినీ గోకులాల నిధులు స్వాహా చేసిన అధికారులపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సీతానగరం మండలంలోని రైతుల డిమాండ్ చేస్తున్నారు. రైతుల పేరుతో లక్షల రూపాయలు పశు వైద్య అధికారులు నొక్కేసినట్లు వినికిడి. ఈ సంఘటనతో పశుసంవర్ధక శాఖలో కలకలం రేపుతున్నది.తెలుగుదేశం పార్టీ గతంలో అధికారంలో వున్నప్పుడు పశుపోషణ రైతులకు రాయితీపై మినీ గోకులాలను (పశువులకు నీడ కోసం రేకుల షెడ్లు) మంజూరు చేసింది. తొలుత రైతులు సొంత సొమ్ముతో షెడ్లు నిర్మించుకుంటే, కొద్ది రోజుల తరువాత ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని పశుసంవర్ధక శాఖ అధికారులు చెప్పారు. దీంతో కొంత మంది రైతులు మినీ గోకులాలను నిర్మించుకున్నారు. తరువాత వైసీపీ అధికారంలోకి రావడంతో మినీ గోకులాల పథకం నిలిచిపోయింది. షెడ్లు నిర్మించుకున్న రైతులకు మూడేళ్ల వరకు బిల్లులు చెల్లించలేదు. లక్షలు రూపాయలు పక్కదారి పట్టించిన వ్యవహారంలో పశుసంవర్ధక శాఖ అధికారుల ప్రమేయం ఎంతవరకు ఉందనేది రాష్ట్ర పశుసంవర్ధక శాఖ అధికారులు దృష్టి సారించి ఉపాధి హామీ అధికారుల అవినీతిపై ఉన్నతాధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేపట్టి జరిగిన దోపిడీపై మామ అనిపించారు . దీని పై రైతులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



# పాడి పశువుల పెంపకం ద్వారా అదనపు ఆదాయం

**జడ్పీటీసీ బేబీ రత్నం**



**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 15:**రైతులు పాడి పశువులు పెంచు కోవడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చుని తద్వారా ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని గంగవరం జడ్పిటిసి సభ్యురాలు బేబీ రత్నం అన్నారు గోకులం లోభాగంగా గంగవరం మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బ్రిమామిడి లో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆమె లాంచనంగా ప్రారంబించారు.

రంపచోడవరం పశుసంవర్ధశాఖ సహాయ సంచాలకులు డా. బాబూ రావు పడాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గోకులం పథకంలో ఐటీడీఏ ద్వారా గేదే లు పొందిన లబ్ధిదారులు వాటి ఆరోగ్య సంరక్షణ లో శ్రద్ద వహించాలని, క్రమం తప్పకుండా సిజనల్ వ్యాధులు రాకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సూచించారు. పశు వైద్యాధికారి డా. రికీరాయ్ పశువులను వేసవి కాలం లో ఎలా పోషించుకోవాలో, పశువులకు వచ్చే వ్యాధులు నివారణ చర్యలు, లేగదూడల పోషణ వివరించారు ఈ పశు వైద్య శిబిరంలో 25 లేగ దూడలకు ఏలికపాముల నివారణ మందు, 28 పశువులకు గర్భకోశ పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు 20 పశు వులకు చూడి పరీక్షలు నిర్వహించి వాటికీ కావాల్సిన మినరల్ మిక్సచర్స్, కాల్షియం, టానిక్స్ పంపిణీ చేశారు. ఈ శిభిరం లో నెల్లిపూడి జూనియర్ వెటర్నరీ అధికారి డా. పరిశిక. అప్పన్నబాబు, లైవ్ స్టాక్ అసిస్టెంట్ అనంతలక్ష్మి, పశుసంవర్ధక సహాయకులు శ్రీను, సూర్యకుమారి హాజరయ్యారు.

# రహదారే కల్లం.. ప్రమాదాలతో కల్లోలం





**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 15:**రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు జక్కుతున్నారు వరి కోతలు మొదలయ్యాయంటే రోడ్లన్నీ కల్లాలను తలపిస్తుండటమే ఇందుకు కారణం. వివరాలకు వెళ్తే సీతానగరం మండలంలోని రాపాక రఘుదేవపురం గ్రామపంచాయతీ పరిధిలో మెయిన్ రోడ్డు పై మొత్తం ధాన్యం రాశులతో నిండిపోతున్నాయి. సగం రోడ్లు ధాన్యం కుప్పలతో ఆక్రమిస్తుండడంతో ప్రమాదాలు నిత్య కృత్యంగా మారుతున్నాయి.

బుధవారం ఉదయం రాపాక తూములు వద్ద రెండు మోటార్ సైకిల్ డ్రైవర్లు ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది. ఇరువురిని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి 108 లో చికిత్స నిమిత్తం తరలించారు. ముగ్గళ్ళ కాటవరం జాలిమూడి దారులన్నీ ధాన్యం కల్లాలుగా దర్శనమిస్తున్నాయి. రాత్రి వేళల్లో ధాన్యం కుప్పలు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

# అగ్నిమాపక భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపుదల అత్యవసరం:



**జిల్లా అగ్నిమాపక అధికారి లక్ష్మణ స్వామి**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ఏప్రిల్ 15:**ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నామని పోలవరం జిల్లా అగ్నిమాపక అధికారి లక్ష్మణ స్వామి తెలిపారు.

బుధవారం రంపచోడవరం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మహిళలు మరియు ప్రజలకు అగ్ని ప్రమాదాలను ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని అగ్నిమాపక సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ స్వామి మాట్లాడుతూ, సమాజంలో అగ్నిమాపక భద్రతపై స్పృహ పెరిగితేనే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు.

"సురక్షితమైన పాఠశాలలు, ఆసుపత్రులు, అలాగే అప్రమత్తమైన సమాజం ఉంటే అగ్ని ప్రమాదాలను సమర్థంగా నివారించగలం. ప్రతి ఒక్కరూ చిన్న చిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా పెద్ద ప్రమాదాలను నివారించవచ్చు" అని ఆయన పేర్కొన్నారు.

గ్యాస్ సిలిండర్ వినియోగంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, ట్యూబ్ వద్ద నీళ్లు పోసి బుడగలు వస్తే వెంటనే గ్యాస్ ఏజెన్సీకి సమాచారం ఇవ్వాలని చెప్పారు. గ్యాస్ లీక్ అనుమానం వచ్చిన వెంటనే రెగ్యులేటర్ ఆపివేయాలని, మండుతున్న స్టవ్‌లో కిరోసిన్ పోయకూడదని హెచ్చరించారు. చిన్నపిల్లలకు అగ్గిపెట్టెలు ఇవ్వకూడదని, కాల్చిన సిగరెట్లు, బీడీలు ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని సూచించారు. ఎలక్ట్రికల్ పాయింట్లు ఓవర్‌లోడ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నాణ్యమైన వైరింగ్ పరికరాలను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. వంటింట్లో గాలి సరిగా వెళ్లేలా కిటికీలు తెరిచి ఉంచాలని, పాడైన గ్యాస్ పరికరాలను వెంటనే మార్చుకోవాలని చెప్పారు. ప్రతి ఇంటిలో కిరోసిన్, డీజిల్, పెట్రోల్ వంటి దహన పదార్థాలను వంటింట్లో ఉంచకూడదని, మహిళలు వంట చేసేప్పుడు నూలు వస్త్రాలు ధరించాలని సూచించారు. వేసవికాలంలో ప్రతి గ్రామంలో అప్రమత్తంగా ఉండి అగ్ని ప్రమాదాలను నివారించేందుకు అందరూ కలిసికట్టుగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. పోలవరం జిల్లా కలెక్టర్ కే. దినేష్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె. కృష్ణ దొరతో పాటు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# జంక్ ఫుడ్ లు వద్దు.. ఇంటి వంటలె ముద్దు





**జడ్పిటిసి బేబీ రత్నం**

**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్15:** ప్రతి ఒక్కరూ జంక్ ఫుడ్ లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన ఇంటి వంటలతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని జడ్పిటిసి బేబీ రత్నం అన్నారు. బుధవారం మండలంలోని బ్రి మామిడి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉండటానికి అంగన్వాడీ కేంద్రాల ద్వారా అమలు జరుగుతున్న పౌష్టికాహారాన్ని పొందాలని కోరారు. జంక్ ఫుడ్ ల కారణంగా అనారోగ్యం పాలు కాగలరని ఆమె వివరించారు. ముఖ్యంగా తల్లి బిడ్డలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారమే శ్రేయస్కరమని అన్నారు. పిల్లలు మెదడు ఎదుగుదల కు,గర్భిణీ లు ఆరోగ్య పరిరక్షణకు పౌష్టికాహారం తప్పని సరిగా తీసుకోవాలని ఆమె సూచించారు. పిల్లలు మెదడు ఎదుగుదల కు ,చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు గాను ఆరోగ్య సూత్రాలు పాటించాలని సూచించారు. కుటుంబీకులు అంతా బాధ్యత గా ఆహార నియమాలు పాటించి పిల్లలు భవిష్యత్తు, గర్భిణిలు,బాలింతలు ఆరోగ్య అంశం లో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం అంగన్వాడి సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించగా, విద్యార్థుల తల్లిదండ్రులు బైక్ ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కే కుమారి, అంగన్వాడి వర్కర్ నరసమ్మ, ఆశా కార్యకర్తలు వరలక్ష్మి, లక్ష్మి, సరోజ, పలువురు లబ్ధిదారులు, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

# ఐదు రూపాయలకే భోజనం

**రంపచోడవరంలో అన్న క్యాంటీన్ ప్రారంభం**





**గంగవరం రంపచోడవరం, పెన్ పవర్ ఏప్రిల్ 15:**పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరం లో పేదలకు తక్కువ ధరలో ఆహారం అందించేందుకు అన్న క్యాంటీన్‌ను ప్రారంభించడం జరిగిందని శాసనసభ్యులు, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీష దేవి అన్నారు. బుధవారం స్థానిక యూనియన్ బ్యాంక్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ క్యాంటీన్‌ను ఆమెతో పాటు పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు స్వయంగా భోజనం వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు కడుపునిండా భోజనం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతిరోజూ ఐదు రూపాయలకే టిఫిన్, భోజనం అందించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండో విడతగా 62 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల నుంచి పనుల నిమిత్తం రంపచోడవరానికి వచ్చే ప్రజలు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో ఈ క్యాంటీన్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి వచ్చే పేదలకు తక్కువ ధరలో రుచికరమైన, నాణ్యమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతిరోజూ ప్రభుత్వ మెనూ ప్రకారం టిఫిన్, భోజనం అందజేస్తున్నామని చెప్పారు. ఈ క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పర్యవేక్షణలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత, మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు చిన్నం బాబు రమేష్ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వి ఓ ఏ లకు ఆధునిక చరవాణీల పంపిణీ





- పారదర్శకమైన సేవలు అందించాలి
- ఎమ్మెల్యే శిరీషాదేవి దృష్టి

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఏప్రిల్ 15:** మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధిలో వివో ఏ కార్యకలాపాలు పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ అధ్యక్షురాలు, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. రంపచోడవరం వెలుగు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వివోఏ లకు ఆధునిక చరవాణీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమెకు వెలుగు శాఖ సిబ్బంది, మండల సమాఖ్య అధ్యక్షురాలు కె. గంగాభవాని ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సెల్ ఫోన్ వినియోగంతో లావాదేవీలు సులభతరం అవుతాయని, గ్రామ సంఘాల నిర్వహణలో బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. పోలవరం జిల్లా వ్యాప్తంగా మొత్తం 469 మంది వివోఏ లకు రూ. 84 లక్షల 42 వేల విలువ గల చరవాణీలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. ఒక్కో చరవాణి విలువ సుమారు రూ. 18 వేలుగా ఉందన్నారు. ఈ పరికరాల ద్వారా గ్రామ స్థాయి అభివృద్ధి కార్యక్రమాలు, లావాదేవీలు మరింత వేగంగా, పారదర్శకంగా నిర్వహించవచ్చని వివరించారు. ఇప్పటికే గుర్తించిన 1864 మంది ఇంటి వద్ద ఉపాధి సాధించే వ్యక్తుల వివరాలు, అలాగే మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో గుర్తించిన 33,963 మంది సభ్యుల సమాచారం ఈ చరవాణుల ద్వారా నిర్వహించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్టి కమిషన్ సభ్యురాలు సునీత ,మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబు రమేష్ ,ప్రజాప్రతినిధులు, వివిధ సంస్థల సభ్యులు, నాయకులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల రివ్యూ సమావేశం




**వై రామవరం, పెన్ పవర్, ఏప్రిల్ 15:** మండలంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లకు మండల కేంద్రంలో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కే. బాపన్న దొర తెలిపారు.

ఈ సమావేశంలో ఉపాధి కూలీల టార్గెట్ పూర్తి చేయడం, ఎన్.ఎం.ఎం.ఎస్, సెల్ఫ్ జల ధార మొదలగు అంశాలపై రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సాయిబాబా, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన నాయకుని గా ఉంటే గుర్తింపు అనేది వెతుక్కుంటూ వస్తుంది.

✸ టిడిపి రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు.




**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 15 :--** ఏదైనా ఒక రాజకీయ నిర్ణయం తీసుకున్నాము అంటే ఆ నిర్ణయాన్ని తగ్గట్టుగా క్రమశిక్షణతో పని చేస్తే గుర్తింపు అనేది తనంతట తానే వస్తుందని దానికి ఉదాహరణ నేడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గం లో అత్యంత కీలకమైన పదవి కార్యదర్శి గా ఇవ్వడం జరిగిందని ఎవరైనా సరే నిబద్ధత కలిగి పనిచేయాలని టీ డీ పి నేత కృష్ణునిపాలెం గ్రామానికి చెందిన ( కన్నబాబు ) ప్రశాంత్ కుమార్ హాలోనేన్ అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించిన దానిపై ఆయన స్పందించి మాట్లాడారు.కన్నబాబు నియామకం పై తన అభిమానులు మాట్లాడుతూ
అహర్నిశలు పార్టీ అభివృద్ధికి కృషి చేసే కన్నబాబుకు ఈ పదవి దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేసారు.ఉప సర్పంచ్ గా , సర్పంచ్ గా పదవులు అధిరోహించడమే కాకుండా మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షునిగా పనిచేశారు. కన్నబాబు తల్లి కృష్ణునిపాలెం ఉప సర్పంచ్ గా సేవలందించారు. తన తమ్ముని భార్య సునీత హాలోనెన్ గోకవరం ఎంపీపీగా పనిచేశారు. మొన్న గడిచిన స్థానిక సంస్థల టిడిపి తరపున జడ్పిటిసి గా పోటీ చేసి అధికార వైసీపీకి గట్టి పోటీని ఇచ్చారు. ఇలా ఎంతో పార్టీకి క్రమశిక్షణగా తన సేవలను అందిస్తున్న కన్నబాబుకు ఈ పదవి రావడం పట్ల సంతోషంగా ఉన్నామని ఆయన అభిమానులు వర్షం వ్యక్తం చేశారు.

# గిరిజన ఖనిజ సంపద లూటీపై ఎమ్మెల్యే స్పందించాలి: సీపీఎం



**గంగవరం /రంపచోదవరం, పెన్ పవర్, ఏప్రిల్ 15:** రంపచోడవరం మండలం బోలగొండ పంచాయతీ చుప్పరిపాలెంలో గిరిజనుల పేరుతో జరుగుతున్న గ్రానైట్ మాఫియా దోపిడీని సీపీఎం తీవ్రంగా ఖండించింది. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే శిరీష తక్షణం స్పందించాలని సీపీఎం రంపచోడవరం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మాట్ల వాణిశ్రీ డిమాండ్ చేశారు.బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, గిరిజనులకు చట్టపరంగా కల్పించిన హక్కులను దుర్వినియోగం చేస్తూ, మైదాన ప్రాంతానికి చెందిన బడా పెట్టుబడిదారులు, స్థానికేతరులు గిరిజనులను 'బినామీలు'గా ఉపయోగించుకుని కోట్లాది రూపాయల ఖనిజ సంపదను కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులకే సర్వహక్కులు ఉండాలని చట్టాలు చెబుతున్నప్పటికీ, అవి పూర్తిగా ఉల్లంఘించబడుతున్నాయని పేర్కొన్నారు.
2011 నుండి 2031 వరకు లీజు పొందిన 'గిరిజన క్వారీ వర్కర్స్ లేబర్ కాంట్రాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ' పేరిట జరుగుతున్న ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ చేపట్టాలని ఆమె కోరారు. గ్రామ అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేశారని, గత 15 ఏళ్లుగా గ్రామానికి ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. రోడ్లు, తాగునీరు, పాఠశాలల వంటి మౌలిక వసతులు ఇప్పటికీ అభివృద్ధి చెందలేదని తెలిపారు.అదే విధంగా విశాఖపట్నం, చెన్నై వంటి నగరాలకు కోట్లాది విలువైన గ్రానైట్ తరలిపోతున్నప్పటికీ, ప్రభుత్వానికి రావలసిన రాయల్టీ సక్రమంగా అందుతుందో లేదో మైనింగ్ శాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నా ఐటీడీఏ, జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు మౌనం పాటించడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు.తక్షణమే చుప్పరిపాలెం గ్రానైట్ క్వారీ పనులను నిలిపివేసి ఉన్నత స్థాయి విచారణ జరపాలని, సొసైటీ పేరుతో జరిగిన లావాదేవీలన్నీ బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు రావలసిన వాటాను వడ్డీతో సహా చెల్లించాలని కోరారు. అలాగే 1/70 చట్టం, పీసా చట్టాలను ఉల్లంఘించిన నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.గిరిజన సంపదను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులపై ఉందని వాణిశ్రీ స్పష్టం చేశారు.



# రైతులకు అందుబాటులో పి.ఎమ్.డి.ఎస్ కిట్స్ (నవధాన్య విత్తనాలు)






**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 15:**-గోకవరం మండలం ఇటికాయలపల్లి క్లస్టర్ తిరుమలాయపాలెం గ్రామ పరిధిలో ఓమ్ శ్రీ సాయిరాం ప్రకృతివ్యవసాయ వనరుల కేంద్రం ఆకుల దొరబాబు ఆధ్వర్యంలో యూనిట్ గ్రామాలకు చెందిన రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రానున్న ఖరీఫ్ సాగుకు నవధాన్యాలు కిట్లు తయారీ చేపట్టారు రైతులకు తిరుమలాయపాలెం గ్రామంలో ఓమ్ శ్రీ సాయిరాం ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రంలో రైతులకు నవధాన్యాలు కిట్లు అందుబాటులో ఉంచారు, గోకవరం మండలం ప్రకృతి వ్యవసాయ మోడల్ మండలంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులుకు అందుబాటులో ఉంటూ సేంద్రియ వ్యవసాయానికి సలహాలు సూచనలతో పనిచేస్తూ మండలంలో 7 క్లస్టర్లలో 14 గ్రామపంచాయతీలలో నవధాన్యాలు కిట్లు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. నవధాన్యాలు తయారీ ఏర్పాట్లను సందర్శించిన ఎమ్ టీ దేవి మాట్లాడుతూ యూరియా డి ఏ పి పొటాష్ ఎరువులలో పోషకాలు శాతం తక్కువ ఉంటుందని అదే పిఎండిఎస్ విత్తనాలు వేయడం వలన భూమికి అన్ని రకాల ముఖ్య స్థూల సూక్ష్మ పోషకాలాన్ని సమపాళ్లలో అందుతాయని తర్వాత వేసుకునే పంటకు ఎరువులు పురుగు మందులు వాడకం తగ్గుతుందని అలాగే కలుపు నివారణ పశుగ్రాసంగా ఉపయోగపడుతుందని అందరూ కూడా ఈ పిఎండిఎస్ విత్తనాలు వేసుకోవాలని ముఖ్యంగా చిన్న సన్న కారు రైతులు మరియు కౌలు రైతులు తప్పనిసరిగా తమ పొలాలలో నవధాన్యాలు విత్తనాలు వేసుకోవాలని ప్రతి రైతు కూడా నవధాన్యాలు కిట్లు వేసుకునే విధంగా 300 కిట్స్ ఆర్ఎస్కే సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పించాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఎంప్టీ లగుడు దేవి, విహెచ్ఏ ఐసిఆర్పిలు వీరలక్ష్మి మహాలక్ష్మి లోవ కుమారి, ఎఫ్ ఎమ్ టీ సౌజన్య రైతులు పాల్గొన్నారు.

## డోర్ డెలివరీ కేసులో రెండవ ముద్దాయిగా తొలగించమని వేసిన పిటిషన్ ను కొట్టివేసిన జిల్లా కోర్టు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 15:**డోర్ డెలివరీ కేసులో రెండవ ముద్దాయిగా ఉన్న అనంత బాబు భార్య లక్ష్మీ దుర్గను కేసు నుంచి తొలగించమని కోరుతూ ఆమె కోర్టులో వేసిన పిటిషన్ మీద జిల్లా ప్రధాన న్యాయమూర్తి వారి కోర్టులో వాద, ప్రతి వాదనలు జరిగాయి. బుధవారం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ప్రాథమిక సాక్షాధారాలను, ప్రాసిక్యూ షన్ కోర్టులో వేసిన టెక్నికల్ ఎవిడెన్స్, సైంటిఫిక్ ఎవిడెన్స్, కాల్ డేటా రికార్డులు, సాక్షుల సాక్షాలను పరిగణలోకి తీసుకొన్నారు. అనంతరం రెండో ముద్దాయి అనంతబాబు భార్యను ముద్దాయిగా తొలగించమని వేసిన పిటిషన్ను కొట్టివేస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. ప్రాసిక్యూషన్ తరపున ముప్పాళ్ళ సుబ్బారావు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. బాధితుల తరపున ముప్పాళ్ళ విశాల్ స్ఫూర్తి వాదించారు

# కేజీ బేసిన్ గ్యాస్,చమురు ఉత్పత్తి లో ఆంధ్రాకు 50 శాతంవాటా ఇవ్వాలి



✸ కేజీ బేసిన్ గ్యాస్, చమురు సాధన సమితి ఏర్పాటు
✸ మీడియా సమావేశంలో సిపిఐ మధు, సిపిఎం అరుణ్ వెల్లడి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్,ఏప్రిల్ 15:**రాష్ట్రంలోని కృష్ణ గోదావరి ( కేజీ బేసిన్ ) లో ఉత్పత్తి అవుతున్న గ్యాస్,చమురు లో ఆంధ్రాకు 50 శాతంవాటా ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటి పాక మధు,సిపిఎం జిల్లా కార్య దర్శి టి. అరుణ్ లు డిమాండ్ చేసారు. ఇదే డిమాండ్ తో కేజీ బేసిన్ గ్యాస్ చమురు సాధన సమితి నీ ఏర్పాటు చేశామని, ఈ సమితి ఆధ్వర్యంలో సంహిత కన్వెషన్ హాల్ లో రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్, మధులు మాట్లాడుతూ, ఈ సదస్సుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాస రావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, ప్రత్యేక హటరీదా విభజన హామీల సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ ల క్ష్మణరావు, సిపిఐఎంఎల్ న్యూ డెమొక్రసీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ప్రసాద్, చీకట్ల వెంకటేశ్వర రావు, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ కార్యదర్శి సుందరరామరాజు తదితరులు 12 మంది వక్తలు రానున్నారని తెలిపారు.
కాకినాడ కు 30కి. మీ దూరంలో చమురు ఉత్పత్తి జరుగుతుం దన్నారు. గాడిమొగలోనూ గ్యాస్ ఉత్పత్తి జరుగుతుందని గుర్తు చేశారు. సహజవనరులు ఒ క ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తరలించేప్పుడు సొంత రాష్ట్రానికి పన్నులు చెల్లించాలనే సుప్రీంకోర్టు తీర్పు ఉందన్నారు. ఆవనరుల్లో ఆ రాష్ట్రానికి 50 శాతం దక్కాలని 12వ ఫైనాన్స్ కమీషన్ కూడా చెప్పింద న్నారు. పెట్రోలియం స్టాండిగ్ కమిటీ చైర్మన్ 2013లో జరిగి ఏకగ్రీవ తీర్మాణం చేసినట్లు గుర్తుచేశారని తెలిపారు. కేజీ బేసిన్ గ్యాస్ చమురు నిక్షేపాలు ఏ ప్రాంతంనుంచి తీసుకెళితే ఆ రాష్ట్రానికి రాయల్టీ చెల్లించాలన్నారు. రాజస్థాన్ , కొన్ని రాష్ట్రాలకు ప్రతి ఏటా ఐదువేల కోట్ల రూపాయలు ఈ విధంగా చెల్లిస్తు న్నారని వివరించారు. ఏపీ రాష్ట్రం నుంచి అధిక మొత్తంలో గ్యాస్, చమురు నిక్షేపాలను తరలిస్తున్న నేపథ్యంలో ఐదువేల కోట్ల పైబడి ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా చెల్లించటంలేదని అన్నారు. ప్రజల గ్యాస్ అవసరాల కోసం ఉచితంగా పంపిణీ చేయాలని ఏకగ్రీవ తీర్మాణం ప్రభుత్వానికి అందజేసిన రాతపూర్వక సాక్ష్యం ఉందన్నారు. ఆనాటి ఒప్పందం ప్రకారం 50 శాతం వాటా రాష్ట్రాని కి కేటాయిస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి గ్యాస్ ఉచితంగా పంపిణీ చేయవచ్చునన్నారు. 2014 అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం ఆ ఊసే ఎత్తలేదన్నారు . కేజీ బేసిన్లో డి6 రిలయన్స్ కు కేటాయించారని, 10 టిఎఫ్ సిలు ఉత్పత్తి అవుతుందని చెప్పి, ఆ తర్వాత కాలంలో 3 టిఎఫిసిల కంటే అధికంగా రావట్లేదని, ప్రభుత్వమే తమకు తిరిగి చెల్లించాలని చెప్పడం మోసపూరితమన్నారు. డి6 బ్లాకు నుంచి గుజరాత్ కు, అక్కడి నుంచి ఇతర దేశాలకు తరలించి లక్షల కోట్లు లాభాలు ఆర్జించిందని తెలిపారు. అదే రిలయన్స్ డి5 ఓ ఎన్ జి సి నుంచి పైపులు వేసి గ్యాస్ ను పట్టుకుపోయిందన్నారు. ఆనాటి లెక్కల ప్రకారం ఏటా 10వేల కోట్ల విలువ చేసే చమురుని తరలించుకు పోయిందని కేంద్ర ప్రభుత్వం నిర్ధారణ చేసిన తర్వాత కూడా రిలయన్స్ పై ఎటువంటి నేరం, శిక్ష లు, రాయల్టీ చెల్లింపులు లేవన్నారు. గతములో మేధావులు, ప్రజాసంఘాలు, వామ పక్ష పార్టీలు ఆందోళన చేశారని గుర్తు చేశారు. ఈ 20 ఏళ్లలో వచ్చిన మార్పులు, ప్రజల అవసరాలు, రీత్యా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ఒదుకు ఆందోళన చేసి సాధించాలనే సంకల్పంతో కేజీ బేసిన్ గ్యాస్ చమురు సాధన సమితి ఏర్పడిందన్నారు. మన గ్యాస్ మనకే దక్కాలి అనే నినాదంతో జరిగే ఈ సదస్సుకు అన్నివర్గాల ప్రజలు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.
ఈ సమావేశం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. పవన్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కె రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లం వెంకటేశ్వరావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూర్ణిమ రాజ్,ఐ. సుబ్రహ్మణ్యం, వి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 15:** అగ్ని ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన పెంపుదల లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 14 నుంచి 20 వరకు ఈ కార్యక్రమాలు కొనసాగను న్నాయన్నారు. స్థానిక కోటిపల్లి బస్టాండ్ వద్ద అగ్నిమాపక కేంద్రంలో జరిగిన ప్రారంభోత్సవానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సెషన్స్ జడ్జి శ్రీమతి గంధం హాజరై అగ్నిమాపక సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. ప్రజల్లో అవగాహన పెంపొందిం చేందుకు పాంప్లెట్లు, వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం అగ్నిమాపక వాహనాల ర్యాలీనీ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ , చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గృహాలు, విద్యాసంస్థలు, కార్యాలయాల్లో అగ్ని భద్రతా ప్రమాణాలను పాటించాల న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపక అధికారి సిహెచ్ మార్టిన్ లూథర్ కింగ్, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి పి. శ్రీనివాస్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.వారోత్సవాల్లో భాగంగా బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం, వై జంక్షన్ నుండి ఆర్యాపురం అగ్నిమాపక కేంద్రం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించిన్నట్లు డి ఎఫ్ ఓ మార్టిన్ లూథర్ కింగ్ తెలిపారు. ఈ ర్యాలీలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు, కళాశాలల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొననున్నారు.
అగ్నిమాపక వారోత్సవాల్లో ప్రజలు చురుకుగా పాల్గొని భద్రతా నియమాలు పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, సెషన్స్ జడ్జి శ్రీమతి గంధం సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా విపత్తు స్పందన అగ్నిమాపక అధికారి సిహెచ్ మార్టిన్ లూథర్ కింగ్, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి పి. శ్రీనివాస్, అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు. అగ్నిమాపక అవగాహన ర్యాలీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వి.టి కళాశాల, రాజీవ్ గాంధీ కళాశాలలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నేతలు.



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 15.** మండలంలోని వాదాలకుంట గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పలపాటి నాగేశ్వరరావు మాతృమూర్తి మంగాయమ్మ ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు కు కూసం రామ్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మృతిని ఇంటికి వెళ్లారు. కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. మంగాయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైష్ణవు శ్రీను, ఉండవల్లి సోమశేఖర్, సాలి వేణు తదితరులు ఉన్నారు.

# నియంత పోకడలు తట్టుకోలేక ఆల్ అవుట్.....రోజు రోజుకి ఖాళీ అవుతున్న సి.ఎమ్.డి.శిబిరం.....




## జగ్గంపేట పై కంబాల కన్ను..... డబ్బుజల్లితే రాదు మనిషిని చేర తీయాలి.....

**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 15:**--గత సంవత్సర కాలంగా ఆ శిబిరం ఎంత కళకళలాడిందో అంతా అసంతృప్తితో కాళీ అవుతుంది.ఎక్కడైనా ఆ సి ఎమ్ డి శిబిరం లో ఆనాయకుడు చూపిస్తున్న జోష్ కి రోజురోజుకీ జనబలం పెరగాలి కానీ పాత నీరు పోయి కొత్త నీరు వస్తుంది అనే సామెత లా సంవత్సరంలో ఒకసారి వచ్చే వరదల్లా వచ్చిన జనం పట్టుమని మూడు నెలలు కూడా ఉండకుండా బయటకు పోతున్నారు అంటే ఆత్మ పరిశీలన చేసుకోవలసిన వ్యక్తులు నియంత విధానంలో పోతున్నారని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా గోకవరం మండల కేంద్రంగా ఉండి రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా బంగ్లాదేశ్ సరిహద్దుల్లో శరణార్థులుగా ఉన్న హిందువులను ఢిల్లీలో ఉన్న హిందువులను చేరదీస్తూ అనేక సేవా కార్యక్రమంలో ముందు పోతు చేతికి ఎముక లేకుండా అడిగిన ప్రతి ఒక్కరికి సాయం చేస్తూ సేవా కార్యక్రమాల్లో ముందుకు దూసుకుపోతున్న కంబాలకు సరైన రాజకీయ ఆలోచన విధానాలు సలహాలు లేకపోవడంతో ఒకంత మైనస్ గా ఉన్న నమ్మిన వ్యక్తులను కూడా గౌరవించాలి వాళ్లకి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వాల్సిపోయి కనీస రాజకీయ అనుభవం లేని వాళ్ళు సాటి మనిషితో ఎలా మాట్లాడాలో తెలియని వ్యక్తులను నెత్తిన పెట్టుకొని వాళ్ళ సలహాలతో ముందుకు వెళుతూ అంతా నా ఇష్టం ఉంటే ఉండు పోతేపో అనే విధంగా వెళ్లాలనుకుని పోతున్న శిబిరానికి రోజురోజుకి కళ తగ్గిపోతుంది, నియంతత్వ పరిపాలన కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న మనం నియంతృత్వం పోకడలు వదిలి పెట్టకపోతే ఆ శిబిరం ప్రతిష్ట మరింత దిగజారి పోవడమే కాకుండా కోట్లాది రూపాయలు ఆవిరి అయిపోతున్న ఆ శిబిరం లో కళ ఎప్పటికి కనిపించదు సరికాద మరింత దిగజారే ప్రమాదం లేకపోలేదని పలువురు బహిరంగం గానే హెచ్చరిస్తున్నారు.

మొదటిలో ప్రారంభమై ప్రజల్లో రోజులు వ్యవదిలో ఎంతో పేరు సంపాదించడానికి కేవలం డబ్బు మాత్రమే కాదని సమిష్టి కృషి చాలా అవసరమని రాత్రి పగలు కష్టపడి పని చేసిన వ్యక్తులను దూరం చేసుకోవడమే కాకుండా కొన్ని వ్యక్తిగత ఆరోపణలు కూడా అప్పట్లో పెద్ద చర్చలకు దారి తీసాయ్, ఏది ఏమైనా ఆ విషయం పక్కన పెడితే తదుపరి శిబిరంలోకి కొంతమంది ప్రత్యక్షమై తన సొంత ఫార్ములా ప్రయోగిస్తూ నమ్మిన బంటులా ఉండే వ్యక్తులను దూరం చేసుకుంటూ ఆ శిబిరం ప్రతిష్ట మరింత దిగజార్చే ప్రయత్నాలు చేస్తున్నారు ఎవరికోసం దేనికోసం కోట్లాది రూపాయలకు ఖర్చువు తున్న ప్రజాధరణ ఎందుకు ఉండడం లేదు. డబ్బుతో ప్రజల్లోకి వెళితే అభిమానాన్ని సంపాదించడం పెద్ద కష్టమేమీ కాదు అయినా కోట్ల రూపాయల పోతున్న ఈరోజు స్వచ్ఛందంగా వచ్చి నిలబడే వ్యక్తులు కనిపించక పోవడం బాధాకరమని ఆయన అభిమానులు బాధపడుతున్నారు. ఇప్పటికైనా ఏమి జరుగుతుంది ఎందుకు ప్రజల్లో ఎంత చేస్తున్నా ఆదరణ కరువైందని దానిమీద ప్రత్యేక దృష్టి చూపించ కుండా నియంత పాలనలో ముందుకు వెళదారంటే భవిష్యత్తులో ఎంత డబ్బు ఖర్చుపెట్టిన గొడ్డుకాలమే మిగులుతుంది తప్ప ఆశించిన ఫలితాలు దూరంలోనే మిగిలిపోతాయి అన్నది వాస్తవ సత్యం అని పలువురు పలు ఉదాహరణలతో వ్యాఖ్యానిస్తున్నారు.

**ఆపరేషన్ దొర ఫార్ములా తో కళతగ్గడం మొదలుపెట్టిన కంబాల శిబిరం :----**

రాత్రి పగలు ఎంతో కష్టపడి ఆది నాయకుడిగా ఉండడమే కాకుండా తనే అన్ని అని భుజాన ఎత్తుకొని ఎక్కడ ఏ లోటు లేకుండా తన భుజస్కందాలపై ఆ శిబిరం కోసం పనిచేసిన వ్యక్తిని ఆపరేషన్ దొర అనే పేరుతో క్రియేట్ చేసి బయటకు పంపించడం జరిగింది ఈ ప్రక్రియ మరింత ప్రభావం చూపే అవకాశం ఉందని జాస్మిన్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ బత్తిన సామాజిక మాధ్యమాల్లో అప్పట్లోనే హెచ్చరించడం జరిగింది. అదే నిజమవుతూ ఒకరి తర్వాత ఒకరు ఒకరి తర్వాత ఒకరు బయటకు క్యూ కట్టారు, రాజకీయ అనుభవం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా దళిత సామాజిక వర్గానికి ఒక పెద్ద దిక్కుగా ఉండే వ్యక్తి కూడా రెండు మూడు పర్యాయాలు ఆ శిబిరంలో నుంచి బయటకు రావడం లోనికి వెళ్లడంతో జిల్లా అంతా ఏమి జరుగుతుందని ఆసక్తిగా భూతద్దం పెట్టి చూసేవారు. అంతటి సందర్భంలో కూడా ప్రక్షాళన చేసుకోవలసిన నాయకుడు పట్టించుకోకపోవడంతో మరింత ప్రతిష్ట దిగజారిందని పలువురు చెవులు కొరుక్కుంటున్నారు. అంతే కాదండి ఎంతో ఆర్భాటంగా తన సొంత ఖర్చులతో ర్యాలీ పెట్టి పార్టీని ఒక స్థాయికి తీసుకు వెళ్ళడానికి తన వైద్య వృత్తిని కూడా వదిలి పార్టీలో జాయిన్ అయ్యి పార్టీ కోసం దేశం కోసం ఎంతో కష్టపడతారని నమ్మకంతో వచ్చిన ఒక ప్రముఖ డాక్టర్ కి భారీ స్థాయిలో ఊరి చివర నుండి ఊరంతా ఊరేగించి తదుపరి నుండి పక్కన పెట్టడంతో ఆ డాక్టర్ గాలి మొత్తం తీయడంలో ఆశిబిరం చాలా కీలక పాత్ర వహించిందని మధనపడి పైకి చెప్పలేక ఆ శిబిరంలో నిలవలేక తప్పనిసరి పరిస్థితుల్లో తిరిగి రాజకీయాలు వదులుకోలేక జనసేన పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధపడి నియోజకవర్గ ఇన్చార్జి దగ్గరికి వెళ్లి తన గోడు వెల్లబోసుకున్నట్లు తెలుస్తుంది. ఇలా ఒకరి తర్వాత ఒకరు ఆపరేషన్ దొర ప్రారంభమై నేటికి ఎంతో రాజకీయ అనుభవం ఉన్న నేతలు కూడా ఆ శిబిరం వదిలి వెళ్ళిపోయారు అంటే కేవలం డబ్బు మాత్రమే నడిపిస్తుందని డబ్బు చల్లితే ఎవరైనా నా కాళ్ళ దగ్గర ఉంటారనె గర్వంతో ఆ శిబిరం ముందుకెళ్లడం ఎంతవరకు సక్సెస్ అవుతుందో తెలియని పరిస్థితుల్లో ప్రజలు ఆలోచనలో ఉన్నారు. అంతే కాదండోయ్ మీడియాను భుజాన ఎత్తుకొని మోస్తాను అంటూ తన ప్రసార ఆర్పాటాన్ని నలు దిక్కల వ్యాప్తి చెందేలా చేసి మీడియాను కూడా పట్టించుకోకుండా వదిలేసిన సందర్భాలు ఉన్నాయి కాని ఇంకా అమాయకపు మీడియా ఏదో చేస్తారు అంటూ ఎదురు చూడడమే వంతు అవడం మరింత అలుసుగా ఆ శిబిరానికి కనిపించిందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కేవలం డబ్బు మాత్రమే నడిపిస్తది అనుకుంటే అది సాధ్యం కాదని కాగితం వరకు ఫోటోలు వరకే డబ్బు పని చేస్తుందని ప్రజా కోర్టులో పనిచేయదని పలువురు అనడమే కాకుండా చాలామంది విషయాలు రుజువైన సంగతి గుర్తు చేస్తున్నారు. ఇటీవల ఏ నియోజకవర్గంలో నుండి రాజకీయ బరిలోకి దిగాలా అనే ఆలోచన చేస్తూ మూడు నాలుగు నియోజక వర్గాలపై కన్ను వేసిన ఆ నాయకుడు తాజాగా జగ్గంపేట నియోజకవర్గం వైపు పడినట్లు అత్యంత విశ్వాసం వర్గాల సమాచారం దీనంతటికీ ప్రధాన కారణం రాజానగరం నియోజకవర్గం విభజన జరిగితే ఎస్సీ మహిళకే ఇస్తారని రావడం తను చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఒకవేళ రాజనగరం ఎస్సీ మహిళకు కాకపోయినా అటు వెళ్లిన అత్యధిక ఎస్సీ దళితులు ఉండడం ఈ శిబిరంలో చేస్తున్న కార్యక్రమాలు దళితులకు వ్యతిరేకంగా ఉండడం కూడా మైనస్ గా భావించి జగ్గంపేట నియోజకవర్గంలోనే ఉంటున్నాను అంటూ కొన్ని పత్రికలు పైడ్ ఆర్టికల్ లు బుజ్జగించి బ్రతిమలాడుకునే రాయించుకునే దానికి తెర లేపినట్లు పలువురు అంటున్నారు. ఇది ఏమైనా మనిషిని మనిషిగా నమ్మని పక్షంలో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన ఎవరు ఆదరించరని ఎప్పటికీ తన కల సహకారం కాదని పలువురు రాజకీయ విశ్లేషకులు గంటపదంగా చెప్పుకోవడం విశేషంగా అనిపిస్తుంది.

# మహాత్మాగాంధీ ప్రభుత్వ జూనియర్ కళాశాల అద్భుత ఫలితాలు



**పెన్ పవర్ ఉంగుటూరు । ఏప్రిల్ 15**

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉంగుటూరు మహాత్మాగాంధీ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అద్భుత ఫలితాలు సాధించారని కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ బెజగం శ్రీనివాసు తెలిపారు.

ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎం.పి.సి విద్యార్థిని వి. సిరివల్లిశ్రీ 470 మార్కులకు గాను 459 మార్కులు సాధించి లి97.6%లితో కళాశాలలో టాప్‌గా నిలిచింది.

అలాగే సి.ఇ.సి విభాగంలో విద్యార్థిని ఓ. రిషిత 500కి గాను 490 మార్కులు సాధించి లి98%లితో ప్రథమ స్థానంలో నిలిచింది.

ఇతర టాపర్లలో టి. సుమనశ్రీ (ఎం.పి.సి) 470కి గాను 453,

దుర్గా గాయత్రి (బై.పి.సి) 455కి గాను 423,

టి. సద్యజ్యోతి (బై.పి.సి) 423 మార్కులతో మంచి ప్రతిభ కనబరిచారు. ఇంకా జాహ్నవి కుమారి (420/455), జి. జగన్ (444/500), కె. అనిల్ కుమార్ (410/500), వి. నాగచైతన్య (405/500) వంటి విద్యార్థులు విశేష మార్కులు సాధించారు.

ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో డి. జ్యోతి (సి.ఇ.సి) 1000కి గాను 946 మార్కులు సాధించి లి94.6%లితో కళాశాల టాపర్‌గా నిలిచింది.

అలాగే ఎం. భాను చరణ్ (ఎం.సి.సి) 1000కి గాను 936 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచాడు.

ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ బెజగం శ్రీనివాసు అభినందించారు. కళాశాల అధ్యాపక బృందం సమిష్టి కృషితో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.

## మంచిమార్కులు(ఉత్తీర్ణత)సంపాదించిన విద్యార్థులు

**-ప్రభుత్వజూనియర్,కళాశాల ప్రిన్సిపాల్,ఎస్.కె.నాగుల్ మీరా**




**వి.ఆర్.పురం పెన్.పవర్.ఏప్రిల్.15 :** ఆంధ్రప్రదేశ్,ఇంటర్మీడియట్ బోర్డు,ఇటీవలపరీక్ష ఫలితాలను విడుదలచేసింది.పరీక్షఫలితాలలో భాగంగావి.ఆర్.పురం ప్రభుత్వ జూనియర్,కళా శాలలోచదువుతున్నవిద్యార్థులుమంచిప్రతిభన ం, మంచిమార్కులతో,మంచివిజయాన్ని,సంపాది ంచారని, 2025సంవత్సరంలోఫలితాలుకంటే2026స ంవత్సరం లోఉత్తీర్ణత,82శాతంగణనీయంగా పెరిగిందని,బుదవారం వి.ఆర్.పురం ప్రభుత్వజూనియర్,కళాశాల ప్రిన్సిపాల్, ఎస్.కె.నాగుల్ మీరా ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ జూనియర్,కళాశాలో ఇంటర్మీడియట్,చదువుతున్న విద్యార్థుల పరీక్షఫలితాలు ఇలా ఉన్నాయి.మొదటి సంవత్సరం బైపీసీ,హెచ్ఈసీ,సీఈసీ కోర్సులల్లో చదు వుతున్న,విద్యర్థులసంఖ్య44విద్యార్థులకుగాను ,36 మంది,ద్వితీయ సంవత్సరం బైపీసీ,హెచ్ఈసీ,సీఈసీ కోర్సుల్లోసంఖ్య50మంది,విద్యార్థులకుగాను4 1మంది ఉత్తీర్ణత,సాధించారు.ద్వితీయసంవత్సరంలోబై పీసీ విభాగంలోబొర్రా సాహితీ సౌజన్య,777మార్కులతో ప్రథమస్థానంలోనిలవగా,హెచ్.సీ.విభాగంలో వంజమ్ అమృత,639మార్కులు,సీఈసీ విభాగంలో కోట్లదుర్గా వైష్ణవి,578మార్కులతో ప్రథమస్థానాలనుకైవసంచేసు కున్నారు.మొదటిసంవత్సరంలో బైపీసీ,విభాగంలోఎన కనగిరి స్వాతి,378/455 మార్కులు సాధించి ప్రథమ స్థానంపొందగా,హెచ్ఎస్‌సీ విభాగంలోజి.నికిత 406/ 500మార్కులు,సీఈసీ విభాగంలోముత్యాల దివ్యభా రతి,306/500 మార్కులు సాధించి ప్రథమ స్థానాల్లో నిలిచారు.ప్రభుత్వ జూనియర్,కళాశాలకు 82శాతం ఉత్తీర్ణత,రావడంతో ఈవిజయానికి కృషి చేసిన అధ్యా పకులందరికీ,ప్రిన్సిపాల్,ఎస్.కె.నాగుల్ మీరాకృతజ్ఞతలు తెలుపుతూ,ప్రభుత్వజూనియర్,కళాశాలోచదు వుతున్న కాలేజీ విద్యార్థులు,ఉన్నతమైనశిఖరాలకు(లక్ష్యాలకు) చేరుకొని,వారివారి తల్లిదండ్రులకు మంచిపేరుతీసుకు రావాలని,కోరారు.

## మోరంపూడి స్కూల్‌కు 10వ తరగతి అనుమతి

- సిఎస్ఆర్ నిధులు రూ.25 లక్షలతో అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 15:**ప్రజల అభ్యర్థన మేరకు గత విద్యా సంవత్సరంలో మోరంపూడిలోని ఈ పాఠశాలకు 9వ తరగతి అనుమతి తీసుకువచ్చామని, ఇప్పుడు 10వ తరగతి కూడా మంజూరు చేయించామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. రూ. 25లక్షల పేపర్ మిల్లు సిఎస్ఆర్ నిధులతో మోరంపూడిలోని సిటీ స్పెషల్ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ నగర పాలక సంస్థ అధికారులు, స్కూల్ సిబ్బందితో సమీక్షించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ సిటీ పరిధిలోని మోరంపూడి స్కూల్, వీఎల్ పురం శ్యామలాంబ స్కూల్, జాంపేట నేషనల్ బేసిక్ స్కూల్‌లకు 10వ తరగతి అనుమతులు తీసుకు వచ్చామని ఎమ్మెల్యే తెలిపారు.

టెన్త్ క్లాస్ విద్యార్థుల కోసం రెండు అంతస్తుల భవన నిర్మాణం చేస్తున్నామన్నారు.స్థానికంగా 10వ తరగతి అందుబాటులోకి రావడం వల్ల విద్యార్థులు హైవే దాటే ప్రమాదం తప్పి, తల్లిదండ్రులకు మనశ్శాంతి కలుగుతుందన్నారు. సిఎస్ఆర్ నిధులు అందించిన ఏపీ పేపర్ మిల్స్ యాజమాన్యానికి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే ఆదిరెడ్డి పరిశీలించి ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలపై ఆరా తీశారు. స్థానిక టీడీపీ నాయకులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీదాసరి తమ్మనదొర ఓకేషనల్ జూనియర్ కళాశాల ప్రతిభ.


kothapalli Sailaja


macha Saritha

**గోకవరం పెన్ పవర్ ఏప్రిల్ 15 :**--నేడు విడుదలైన ఆంధ్రప్రదేశ్ ఇంటర్ ఫలితాల్లో గోకవరం శ్రీ దాసరి తమ్మన్నదొర ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ కనిపించారు. ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ గ్రూపు విద్యార్థిని కొత్తపల్లి శైలజ 1000 మార్కులకు 942 మార్కులు సాధించింది. ఇంటర్ మొదటి సంవత్సరం మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ గ్రూప్ విద్యార్థిని మచ్చా సరిత 500 మార్కులకు 454 మార్కులు సాధించింది. ఎం పి హెచ్ డబ్ల్యు గ్రూప్ విద్యార్థిని బండి స్రవంతి 500 మార్కులకు 452 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పి వి వి ప్రసాద్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని ప్రిన్సిపాల్ ఆర్.అబ్బులు అభినందనలు తెలియ జేశారు. గత 26 సంవత్సరాలుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ అత్యధిక పర్సంటేజ్ తో గోకవరంలో ప్రథమ స్థానంలో నిలిపిన విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపకులకు తల్లిదండ్రులకు కెవిఎస్ విద్యా సంస్థలు యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ద

## ప్రోటోకాల్ ఉల్లంఘనపై ఎస్టి కమిషన్ చైర్మన్ ఆగ్రహం



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, ఏప్రిల్ 15:**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్ సరిగా పాటించకపోవడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.బుధవారం జరిగిన అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తనకు తగిన గౌరవం, సమయపాలన పాటించలేదని ఆయన మండిపడ్డారు. కార్యక్రమానికి ఆహ్వానం ఇచ్చినప్పటికీ, ప్రోటోకాల్ ప్రకారం వ్యవహరించకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని స్పష్టం చేశారు.అలాగే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వి.ఓ.ఏ (గ్రామ సంఘ సహాయకులు)లకు 5జి స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో కూడా తగిన ప్రోటోకాల్ పాటించకపోవడం వల్ల సభలో అవమానం జరిగిందని తెలిపారు. సభ ప్రారంభానికి ఆలస్యంగా పిలవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు.పోలవరం జిల్లా ఐటిడిఏ అధికారులు నిరంతరం ప్రోటోకాల్‌ను నిర్లక్ష్యం చేస్తూ ప్రతి కార్యక్రమంలో తనను అవమానిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధమైన హోదాలో ఉన్న తనను ప్రజలతో కలవకుండా అడ్డుకునే చర్యలు జరుగుతున్నాయని ఆరోపించారు.ప్రభుత్వ అధికారులు తమ వైఖరిని మార్చుకుని, ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటించాలని హెచ్చరించిన ఆయన, లేనిపక్షంలో సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## విచారణలో ఉన్న ఖైదీల సమస్యలపై సమీక్ష

* డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 15**

తూర్పు గోదావరి జిల్లా, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి షేక్ జానీ బాషా మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి ఎన్. శ్రీలక్ష్మి జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో బుధవారం అండర్ ట్రయిల్ రివ్యూ కమిటీ మీటింగ్ ఎగ్జిక్యూటివ్ బాడీ మీటింగ్ నిర్వహించారు. స్థానిక డి ఎల్ ఎస్ ఎ కార్యాలయంలో సమన్వయ శాఖల అధికారులు తో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో విచారణలో ఉన్న ఖైదీల కేసుల దర్యాప్తు, చార్జ్ షీట్ దాఖలు విషయంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. బెయిల్ , జామీను విషయంలో ఖైదీలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించారు. అనంతరం, మే 9న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రెవెన్యూ, పోలీసు అధికారులు, కేంద్ర కారాగారం ప్రత్యేక మహిళా కారాగారం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ రెండవ సంవత్సర ఫలితాల్లో తూర్పు గోదావరి 86 శాతం ఉత్తీర్ణత

* ఇంటర్ మొదటి సంవత్సరం 82 శాతం
* ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో అత్యుత్తమ ఫలితాలు
* ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ కళాశాలల్లో అధిక ఉత్తీర్ణత శాతం నమోదు
* ఆర్ ఐ వో ఐ. శారద

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 15:** ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ మార్చి--2026 ఫలితాలు విడుదలైన సందర్భంగా తూర్పు గోదావరి జిల్లాలో విద్యార్థులు ఉత్తీర్ణతలో గణనీయమైన ప్రతిభ కనబర్చారు. మొదటి సంవత్సరంలో మొత్తం పరీక్షలకు హాజరైన విద్యార్థులలో 82శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.ఈ వివరాలను ఆర్ ఐ వో ఐ. శారద విద్యామండలి, ఐ. శారద బుధవారం వెల్లడించారు మేనేజ్‌మెంట్ వారీగా చూస్తే ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ గురుకులాల కళాశాలల్లో 481 మంది పరీక్ష రాయగా 401 మంది (83.3%) ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ కళాశాలల్లో 1794 మంది హాజరై 780 మంది (43.4%) ఉత్తీర్ణత సాధించగా, ఎయిడెడ్ కళాశాలల్లో 95 మందిలో 17 మంది (17.8%) ఉత్తీర్ణులయ్యారు. ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ కళాశాలల్లో 17,676 మంది హాజరై 15,063 మంది (85.2%) ఉత్తీర్ణులై అత్యుత్తమ ఫలితాలు నమోదు అయ్యాయి.

రెండవ సంవత్సరంలో మొత్తం ఉత్తీర్ణత శాతం 86%గా నమోదైంది. గురుకులాల కళాశాలల్లో కళాశాలల్లో 420 మంది హాజరై 389 మంది (92.67%) ఉత్తీర్ణులై అగ్రస్థానంలో నిలిచారు. ప్రభుత్వ కళాశాలల్లో 1508 మంది పరీక్ష రాయగా 926 మంది (61.43%) ఉత్తీర్ణత సాధించారు. ఎయిడెడ్ కళాశాలల్లో 114 మందిలో 41 మంది (35.9%) ఉత్తీర్ణులయ్యారు. ఇతర మేనేజ్‌మెంట్‌లలో 342 మంది హాజరై 180 మంది (52.6%) ఉత్తీర్ణత సాధించగా, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ కళాశాలల్లో 16,370 మంది హాజరై 14,171 మంది (86.50%) ఉత్తీర్ణత సాధించారు.

## పూడి శ్రీహరి అక్రమ అరెస్ట్ అప్రజాస్వామ్యం

* వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ భరత్ రామ్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,ఏప్రిల్ 15 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ( మీడియా విభాగం) పూడి శ్రీహరి అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అప్రజస్వామికంగా కోడి శ్రీహరిని అరెస్టు చేశారని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో మాట్లాడే హక్కు లేదా అని ప్రశ్నించారు. కోడి శ్రీహరినీ పోలీసులు సివిల్ డ్రెస్ లలో వచ్చి అక్రమ అరెస్ట్ చేశారని తెలిపారు. అరెస్టు వారెంట్, అనుమతి లేకుండా వారి ఇంటికి వెళ్లి తనిఖీలు ఎలా చేస్తారని అన్నారు. ప్రభుత్వం ఈ విధమైన చర్యల వల్ల ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని అన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని కూటమి ప్రభుత్వానికి హెచ్చరించారు.కనీసం నోటీసు ఇవ్వకుండా, ఇంటికి వెళ్లి వస్తానన్నా వినకుండా ఉగ్రవాదిని పట్టుకున్నట్లుగా బలవంతంగా తీసుకెళ్లడం చట్టవిరుద్ధమని అన్నారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులు చట్టాన్నే ఉల్లంఘించడం ఆందోళనకరమని అన్నారు. పూడి శ్రీహరిని వెంటనే విడుదల చేయాలని డీజీపీని కోరారు.

## ఇంటర్ పరీక్షలలో అడ్డతీగల మండలం విజయకేతనం...


**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రియల్ 15:**ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షల రిజల్ట్స్ బుధవారం వెలుపడ్డాయి. ఇందులో అడ్డతీగల అనూప్ కాలేజ్ స్టూడెంట్స్ మరో సారి తమ ప్రతిభ చూపించారు.. ఈ ప్రతిభావంతుల్లో నుపా.లక్ష్మి .916/1000.కి గాను మార్కులు సాధించి, పోలవరం జిల్లా లోని ఒకేషనల్ కాలేజ్ కి ప్రథమం గా నిలిచింది

గంత. కళ్యాణి 880/1000

మడకం రేణుకా శ్రీ కి 861/1000.కి మార్క్స్ సాధించి రెండు మూడు ప్లేస్ లలో నిలిచారు .

అనూప్ కాలేజ్ నుండి మొత్తం 100 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 70 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు, 70/పాస్ శాతం సాధించారు. ఇందులో 800 మార్క్స్ దాటి 10 మంది, 700 దాటి 40 మంది, 600 మార్క్స్ దాటి 20 ,మంది ఉత్తీర్ణత సాధించారు.వీరు అందరినీ కాలేజ్ ప్రిన్సిపాల్ చీకట్ల. ఆశీర్వాదం , కళాశాల సిబ్బంది ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. అడ్డతీగల జూనియర్ కాలేజీలో హర్షిత 872 మార్కులతో నిలవగా రేపల్లె. అమృత వర్షిని 870 మార్కులతో విజయం సాధించారు. కాగా ఇంటర్ మొదటి సంవత్సరంలో 122 మంది పరీక్షకు హాజరు కాగా, 26 మంది విజయం సాధించారు .రెండవ సంవత్సరం లో 119 మంది పరీక్షలకు హాజరు కాగా 60 మంది విజయం సాధించారు. ఏపీ గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 95 మంది పరీక్షకు హాజరు కాగా 78 మంది విజయం సాధించారు. ఇంటర్ రెండో సంవత్సరంలో 84 మంది పరీక్షకు హాజరు కాగా 82 మంది విజయం సాధించారు. వీరిలో ఆర్. జగదీష్ కుమార్ 933 మార్కులతో టాపర్గా నిలిచారు, ఎస్. రాజారెడ్డి 931 మార్కులతో విజయం సాధించారు. ఈ విజేతలు అందరికీ మండలాధికారులు, జిల్లా అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.




## పేదవాడికి పట్టెడన్నం పెట్టాలనేది సీఎం ధ్యేయం. ఎమ్మెల్యే మద్దిపాటి.





**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 15.** కార్మిక కర్షక శ్రమజీవులకు పట్టేడు అన్నం పెట్టి కడుపు నింపాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రధాన ధ్యేయం అని స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు కొనియాడారు. గోపాలపురం సంత మార్కెట్ వద్ద మంటలు పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ను ఎమ్మెల్యే మద్దిపాటి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద మధ్యతరగతి ప్రజల ఆకలిని తీర్చడానికి ఈ క్యాంటీన్లు ఎంతగానో ఉపకరిస్తాయి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష మేరకు స్థానిక నాయకులు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో లేని సమయంలో సైతం అన్నా క్యాంటీన్ కొనసాగించడం పట్ల అభినందనలు తెలిపారు. ఐదు రూపాయలకే ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఇక్కడ అందించడం జరుగుతుందన్నారు. అక్షయపాత్ర ఆధ్వర్యంలో 300 మంది కి అల్పాహారం, భోజనం అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ క్యాంటీన్ లను సాధారణ హోటల్ లా చూడకూడదని హితవు పలికారు. క్యాంటీన్ ప్రారంభం అనంతరం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, ఎంపీడీవో జి రాజ్ మనోహర్, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొర్లపాటి రాము, మాజీ ఎంపీపీ నున్న వెంకట మోహన్ రావు, ఆర్ఎంసి ఈఈ సాంబశివరావు, ఎస్సీ, ఇ రత్నాకర్ రెడ్డి, నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నెహ్రూ నగర్ ప్రైమరీ స్కూల్ లో పోషణ పఖ్వాడా పై అవగాహన




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 15**: స్థానిక మూడవ వార్డులోని నెహ్రూ నగర్ ప్రైమరీ స్కూల్ నందు మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ పోషణ పఖ్వాడా కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లలు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు సరైన పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు. సమాజంలో పోషకాహారంపై అవగాహన పెంపొందిం చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు కలిసి పిల్లల ఆరోగ్యానికి బలమైన పునాది వేయాలని, పోషణ పఖ్వాడా కార్యక్రమాలు ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారునికి చేరవేసేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.

## ఇంటర్ ద్వితీయ ఫలితాల్లో 83% ఉత్తీర్ణత.



ప్రిన్సిపల్ శ్రీనివాస్.



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 15.** ఏడాది జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో గోపాలపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల కు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 83% ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ గరగ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ గోవాడ జాన్ పీటర్ లు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ప్రథమ సంవత్సరం పరీక్షల్లో 68 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. కళాశాలలో బైపిసి చదివిన ఎలిపే మౌనిక 444మార్కులతో కళాశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అలాగే బి కీర్తి 419 మార్కులతో ద్వితీయ స్థానాన్ని చేసుకుందన్నారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ లో ఈ పూజిత 355 మార్కులు తో ప్రథమ స్థానాన్ని పొందిందన్నారు. విద్యార్థులకు మంచి మార్కులు రావడానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపాల్ లు అభినందించారు. ఏప్రిల్ నెల ప్రారంభం నుండి కళాశాలలో తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షల్లో తప్పిన విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించనున్నామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వేసవి తరగతులకు విధిగా హాజరుకావాలని వారు కోరారు. అలాగే మంచి ఉత్తీర్ణత సాధించిన ఈ కళాశాలలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు చేరి కళాశాల మరింత అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు.

## మంత్రి లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంపిక కావడం ఆనందదాయకం-జగదీశ్వరి.

**పోలవరం, పెన్ పవర్, ఏప్రిల్ 15.** రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంపిక కావడం ఆనందదాయకమని రాష్ట్ర క్రీడ సాధికార సంస్థ నిర్వాహకురాలు కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. యువనేత, విద్యావంతుడు అయిన లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ దినదిన అభివృద్ధి చెందుతుందని జగదీశ్వరి ఆశాభావం వ్యక్తం చేశారు. లోకేష్ సమర్థ నాయకత్వం పనితీరు పట్ల ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో క్షేత్రస్థాయిలో పార్టీ దినదిన అభివృద్ధి అన్నారు. లోకేష్ కు పార్టీ పదవి రావడంతో యువతలో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది అన్నారు. 20 29 ఎన్నికల్లో లోకేష్ నాయకత్వంలో పార్టీని గెలిపించడమే ధ్యేయంగా యువత సమిష్టిగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికే విద్యా,ఐటీ శాఖ మంత్రిగా విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకురావడంతో పాటు పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయడం అభినందనీయం అన్నారు. రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు తీసుకురావడంలో లోకేష్ పాత్ర అమోఘమని కొనియాడారు. యువగళం పాదయాత్రలు ఇచ్చిన హామీ మేరకు యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పనకు లోకేష్ సిద్ధంగా ఉన్నారన్నారు. తాతకు తగ్గ మనవడిగా తండ్రికి తగ్గ తనయుడిగా అత్యంత సమర్థవంతంగా పార్టీ బాధ్యతలను భుజస్కందాలపై మోస్తున్నారని అన్నారు. అటువంటి యువ నాయకుడు కు జాతీయ పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గా ఎంపిక చేయడం పట్ల జగదీశ్వరి శుభాకాంక్షలు తెలిపారు.



## గంగవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షల్లో మోస్తరు ఫలితాలు

**గంగవరం, పెన్ పవర్ ఏప్రిల్ 15**: గంగవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026 మార్చి నెలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు మోస్తరు స్థాయిలో ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ రామకృష్ణ తెలిపారు.మొదటి సంవత్సరంలో మొత్తం 44 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 11 మంది అన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత సాధించారు. దీంతో మొదటి సంవత్సరం ఫలితాలు 25 శాతంగా నమోదయ్యాయి. ఈ విభాగంలో హర్షిణి 381 మార్కులతో ప్రథమ స్థానం సాధించింది.అలాగే, రెండవ సంవత్సరంలో 38 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 13 మంది అన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణులయ్యారు. దీంతో రెండవ సంవత్సరం ఫలితాలు 34 శాతంగా నమోదయ్యాయి. ఈ విభాగంలో కె.వి కుమారి రెడ్డి 883 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది.విద్యార్థులు మరింత శ్రద్ధతో చదివి రాబోయే పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని ప్రిన్సిపల్ రామకృష్ణ సూచించారు.

# వెలుగులో అవినీతి సొమ్ము రికవరీ చేయాలి






**కలెక్టర్‌కు వినతి పత్రం**

**చింతూరు, పెన్ పవర్, ఏప్రిల్ 15:** చింతూరు మండలంలోని వెలుగు కార్యక్రమంలో జరిగిన భారీ అవినీతి సొమ్మును తిరిగి వసూలు చేసి బాధితులకు న్యాయం చేయాలని సీఐటీయూ, మహిళా సంఘం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో చింతూరు ఐటిడిఏ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ పోలవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్, గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ, చింతూరు మండలంలో వెలుగు కార్యక్రమంలో 2017, 2018 నుండి 2020 వరకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇవ్వాల్సిన రుణాలు సుమారు ఒక కోటి ముప్పై లక్షల రూపాయలు అప్పటి అధికారుల చేత పక్కదారి పట్టించబడ్డాయని ఆరోపించారు. దీంతో అసలు రుణాలు తీసుకోని 458 మంది సభ్యుల పేర్లపై రుణాలు నమోదై ఉన్నాయని తెలిపారు. ఈ కారణంగా గత పది సంవత్సరాలుగా ఆ సభ్యులకు కొత్త రుణాలు అందడం లేదని, వారి పేర్లపై ఉన్న రుణాలకు వడ్డీలు పెరుగుతూ చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. దీనివల్ల బాధితులు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. కావున అవినీతికి పాల్పడిన అధికారులపై తగిన చర్యలు తీసుకొని, దారి మళ్లించిన సొమ్మును తిరిగి వసూలు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సమస్యను పదిహేను రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పోడియం లక్ష్మణ్, నాయకులు చింత రాంబాబు, పొడియం జానీ, బాధితులు శ్రీదేవి, నాగమ్మ, శారద, దుర్గ, సుబ్బమ్మ, ముత్తమ్మ, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు

## అదిగో ఇదిగో అన్నారు రోడ్డు ఎప్పుడు వెడల్పు చేస్తారు.?

**కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి రోడ్డు వెడల్పు ప్రజలు ఎదురుచూపు..**



**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రిల్ 15:** అదిగో ఇదిగో అని అన్నారు కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి రోడ్డు వెడల్పు పై ప్రజలు ఎదురుచూస్తూ ఉంటున్నారు. గతంలో వచ్చిన ఎమ్మెల్యేలు అందరూ కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి రోడ్డు వెడల్పు చేపడతామని హామీలు ఇవ్వడం జరిగింది. ఇదే తరుణంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కూడా హామీ ఇచ్చి నెల రోజులు కిందట రోడ్డు వెడల్పుపై హామీ ఇచ్చారు. అప్పుడు నుండి కోరుకొండ మండలంలో ఉన్న ప్రజలు గ్రామస్తులు వ్యాపారస్తులు రోడ్డు వెడల్పు ఎప్పుడు జరుగుతుందని వేచి చూస్తూ ఉంటున్నారు .కానీ ఆ ఊసే వినపడటం లేదు .ఇప్పుడు దీనిపై ప్రజలకు కొన్ని అనుమానాలు కలుగుతూ ఉన్నాయి. గతంలో హామీ ఇచ్చి రోడ్డు వెడల్పు చేయని ఏ ఎమ్మెల్యే కూడా రెండోసారి నెగ్గిన పరిస్థితి లేదు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే కూడా ఇదే మాటను ప్రస్తావించి కచ్చితంగా కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి రోడ్డు వెడల్పు చేపడతానని దీనిపై ఎవరు ఎన్ని అనుకున్నా సరే కచ్చితంగా జరిగి తీరుతుందని కరాకండిగా ప్రజలకు మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు. అయినప్పటికీ రోడ్డు విస్తరణ ప్రారంభం కాకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## అడ్డతీగలలో డీపీఓ కే.పీ చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ: పారిశుధ్యం మరియు తాగునీటి సరఫరాపై కీలక ఆదేశాలు...



**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రియల్ 15**;జిల్లా పంచాయతీ అధికారి (డీ పీ ఓ) కే.పీ చంద్రశేఖర్ బుధవారం అడ్డతీగల మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. స్థానిక గ్రామ సచివాలయాన్ని సందర్శించిన ఆయన, సచివాలయ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు అందుతున్న సేవల పురోగతిపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజారోగ్యం మరియు వేసవి కాలంలో ఎదురయ్యే సవాళ్లపై అధికారులకు ఆయన దిశానిర్దేశం చేస్తూ ,పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచే క్రమంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవీఆర్ఎస్ సర్వే పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని పంచాయతీ అధికారులకు సూచించారు. గ్రామాల్లో చెత్త సేకరణ సక్రమంగా జరుగుతుందో లేదో తెలుసుకోవడానికి వచ్చే ఫోన్ కాల్స్‌కు ప్రజలు నిర్భయంగా స్పందించి, వాస్తవ సమాచారాన్ని అందించాలని ఆయన కోరారు. ఇవి కేవలం ప్రభుత్వ సేవల నాణ్యతను పెంచేందుకేనని, పౌరులు తమ అభిప్రాయాలను స్పష్టంగా తెలియజేయడం ద్వారా, పారిశుధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చని ఆయన వివరించారు.

వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, చంద్రశేఖర్ అధికారులను అప్రమత్తం చేశారు. గ్రామీణ నీటి సరఫరా (ఆర్ డబ్ల్యు ఎస్) విభాగంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తక్షణమే గ్రామాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసి, మంచినీటితో పాటు మజ్జిగను కూడా అందుబాటులో ఉంచి, ప్రజల దాహార్తిని తీర్చాలని స్పష్టం చేశారు. సర్పంచుల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో, పంచాయతీల పాలన కుంటుపడకుండా ప్రతి గ్రామానికి గెజిటెడ్ అధికారులను 'స్పెషల్ ఆఫీసర్లు'గా నియమించినట్లు వెల్లడించారు. ఈ ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో మౌలిక సదుపాయాల కల్పన మరియు అభివృద్ధి పనులు వేగవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.

మౌలిక వసతుల కల్పనలో భాగంగా గౌరవ హైకోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని డీపీఓ సూచించారు. ముఖ్యంగా శ్మశాన వాటికల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, అక్కడ సరైన రోడ్లు, తాగునీటి సదుపాయం మరియు పచ్చదనం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇదే సమయంలో, గృహ పన్నుల వసూళ్లలో మన జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ఘనత సాధించిన సిబ్బందిని మరియు అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే నిరంతర కృషిని కొనసాగిస్తూ పారిశుధ్యం, తాగునీటి సరఫరా మరియు అభివృద్ధి రంగాల్లో కూడా జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమీక్షా కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కే. రాంబాబు, సచివాలయం సిబ్బంది మరియు ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.

## గరగలంపాలెం అరవాలమ్మ తల్లిని దర్శించుకున్న జక్కంపూడి రాజా..



**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రిల్ 15:**కోరుకొండ మండలం గరగలం పాలెం గ్రామంలో బుధవారం అరవాలమ్మ అమ్మ వారిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు,రాజా నగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఆలయం వద్ద నిర్వహించిన విందు భోజనాల్లో రాజా పాల్గొన్నారు.స్థానిక వైఎస్ ఆర్సిపి నాయకులు ఆయన తో పాటు పాల్గొన్నారు.

## ఆదర్శ పూర్వ విద్యార్థులకు రాష్ట్రస్థాయి 3,6,7 ర్యాంకులు పంట

**అభినందించిన ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ కనకరాజు**








**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 15:--** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో ఆదర్శ పూర్వ విద్యార్థులు సత్తా చాటారు. స్టేట్ లో 3,6,7 ర్యాంకులను సాధించారు. ఆదర్శ హై స్కూల్ పూర్వ విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలో అత్యున్నత స్థాయిలో ప్రతిభ చాటారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకులు పంట పండించిన విద్యార్థులను జి కొత్త పల్లి లోని ఆదర్శ స్కూల్ ప్రాంగణంలో చైర్మన్ కనకరాజు అభినందించారు. ఇంటర్ 2 వ సంవత్సరం బైపీసీలోపి.సరయు 991 /1000 మార్కులు స్టేట్ 3 వ ర్యాంక్,ఎస్.చరిష్మా 988/1000 మార్కులు 6వ ర్యాంక్,ఇంటర్ 1వ సంవత్సరం ఎంపీసీ లో వై.దీప్తి 463/470 మార్కులు 7వ ర్యాంక్ సాధించారు. స్టేట్ 3వ ర్యాంక్ సాధించిన సరయు గతంలో గోకవరం మండలంలో మొదటి స్థానం సాధించింది. ఈ విజయం ఆదర్శ విద్యాసంస్థల పునాదే కారణమని విద్యార్థులు తెలిపారు. అతి తక్కువ ఫీజులతో ఉన్నతమైన విద్యను మాకు ఆదర్శ అందించిందన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ అతి పేద కుటుంబం నుంచి వచ్చిన మా పిల్లలకు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడానికి ఆదర్శ విద్యాసంస్థ ఈ యొక్క బోధనా విధానం, క్రమశిక్షణ కారణమన్నారు. చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ ఆదర్శ స్కూల్ పేరును నిలబెట్టినందుకు గర్వంగా ఉందని, అదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను విద్యార్థులను దీవించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ సెక్రటరీ డాక్టర్ నాగమణి, కోఆర్డినేటర్ శ్రీనివాస్, హెడ్మాస్టర్ సత్యనారాయణ మరియు అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## మారుమూల గ్రామం నుంచి మెరిసిన ఆణిముత్యం

**ఇంటర్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన కోనం లోకేష్**





AP ఇంటర్ పరీక్షా ఫలితాలు 2026

Hall Ticket : 2611220927
Name : KONAM LOKESH KUMAR
Total : 944 ( PASS / A )

| | Subject | 1st Year | | 2nd Year | |
|---|---|---|---|---|---|
| 1 | ENGLISH | 85 | P | 94 | P |
| 2 | SANSKRIT | 97 | P | 98 | P |
| 3 | MATHEMATICS (A) | 72 | P | 74 | P |
| 4 | MATHEMATICS (B) | 65 | P | 75 | P |
| 5 | PHYSICS | 56 | P | 55 | P |
| 6 | CHEMISTRY | 56 | P | 57 | P |
| 7 | PHYSICS PRACTICAL | -- | -- | 30 | P |
| 8 | CHEMISTRY PRACTICAL | -- | -- | 30 | P |

| | |
|---|---|
| Total Marks In Figures | 944 |
| In Words | *Nine**Hundred**and**Forty**Four* |
| Date | 15-04-2026 |

PASSED

Disclaimer : Way2news does not vouch for the authencity and not responsible for any inadvertant error.

**చింతూరు, పెన్ పవర్, ఏప్రిల్ 15:**సరివేల మారుమూల గ్రామానికి చెందిన విద్యార్థి కోనం లోకేష్ కుమార్ ఇంటర్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచి విశిష్ట ఫలితాన్ని సాధించి తన కుటుంబానికి ఆనందభాష్పాలు తెప్పించాడు. మొత్తం 1000 మార్కుల్లో 944 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. జంగారెడ్డిగూడెం విద్య వికాస్ కాలేజీ లో చదువుకుని సాధారణ కుటుంబ పరిస్థితుల్లోనూ కష్టపడి చదివి ఈ స్థాయి ఫలితాన్ని సాధించడం గ్రామస్థులను, ఉపాధ్యాయులను గర్వపడేలా చేసింది. చిన్న గ్రామం నుంచి పెద్ద లక్ష్యాన్ని సాధించిన లోకేష్ పట్టుదల అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా లోకేష్‌కు తల్లి సూర్యకుమారి, తండ్రి శ్రీనివాసరావు, మేనమామ బేడే సతీష్, లావణ్య, బాబాయి దుర్గాప్రసాద్, కావ్య తదితర కుటుంబ సభ్యులు ఘనంగా అభినందనలు తెలిపారు. అతని విజయంపై కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు, స్నేహితులు కూడా లోకేష్‌ను అభినందనలు తెలిపారు. ఈ విజయం సరివేల గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.

## అసలే వేసవికాలం వృధా అవుతున్న త్రాగునీరు.. ఆందోళన చెందుతున్న గ్రామస్తులు..





**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రియల్15:** అడ్డతీగల మండలం వెదురునగరం గ్రామంలో త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ శిధిలావస్థకు చేరుకుంది . అయితే అసలే వేసవికాలం కావడంతో వాటర్ ట్యాంక్ లో నింపుతున్న నీరు మొత్తం నేల పాలవుతుందని, త్రాగునీరు కన్నా వృధా అవుతున్న నీరే ఎక్కువ అని గ్రామస్తులు వాపోతున్నారు. దీనికి కారణం వాటర్ ట్యాంక్ శిధిలావస్థకు చేరుకోవడమే నని, బురద కాలువలోకి పోతుందనిగ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ వేసవిలో కనీసం త్రాగునీరు లేకపోతే గ్రామమంతా ఇబ్బంది పడే అవకాశం ఉంటుందని, పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . అసలే ఎండలు తీవ్ర రూపం దాల్చడంతో, ఇప్పటికైనా సంబంధిత అధికారులు మరమ్మతులు నిర్వహిస్తే బాగుంటుందని, లేకుంటే త్రాగునీటి అవసరాలకు వేరే మార్గమైన ఆలోచించాలని గ్రామస్తులు తెలిపారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా వాదాలకుంట కొత్తపేటలో అన్న సమారాధన.



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 15.** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని వాదాలకుంట గ్రామంలో ఉన్న కొత్తపేటలో బుధవారం రాత్రి భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కాలనీవాసుల సహాయ సహకారాలతో అంబేద్కర్ యూత్ సభ్యులు అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను ఆరగించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సేవా సంఘం సభ్యులతో పాటు కాలనీ పెద్దలు పాల్గొన్నారు.